# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శనివారం | 9 | ఆగస్టు | 2025 | పేజీలు: 11




## భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు

### సామూహిక వరలక్ష్మీ వ్రతాలు, వెల్లివిరిసిన ఆద్యాత్మిక శోభ



**నిర్మల్‌జిల్లా ప్రతినిధి, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** శ్రావణ శుక్ర వారం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో పలుచోట్ల ఆడపడుచులు వైభవంగా వరలక్ష్మీ వ్రతాలు చేసుకున్నారు. దీంతో ఎక్కడ చూసినా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. పలు ఆలయాల్లో లక్ష్మీ అమ్మ వార్లను పూలతో విశేషంగా అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో సామూహిక వ్రతాలు కుంకుమార్చనలు నిర్వహించారు. జిల్లాలో గల వైష్ణవ ఆలయాలలో ,పల గృహాలలో కన్నుల పండువగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు జరిగాయి. ప్రతి ఇంట వరలక్ష్మీ వ్రతాలచే ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఈ సందర్భంగా శ్రీ వైష్ణవ బ్రాహ్మణ సంఘ సభ్యులు ,సంస్కృతి సేవా సమితి కార్యవర్గ సభ్యులైన సేనాపతి ఆచార్య కృష్ణచంద్ర వరలక్ష్మి వ్రత విశిష్టతను తెలియజేస్తూ వరలక్ష్మి అంటే సాక్షాత్తు శ్రీమన్నారాయణుని పట్టమహిషి అయిన శ్రీ మహాలక్ష్మీ అమ్మవారేనని అట్టి అమ్మ వారిని శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మిగా ఆరాధించుకోవటం ఎంతో విశేషమని అన్నారు లక్ష్మీ అమ్మవారిని శ్రీ సూక్తంతో అభిషేకించి కుంకుమతో అర్చించినట్లయితే అమ్మవారు సౌభాగ్యాన్ని శ్రేయస్సును విద్యను అపారమైన సంపదను అందిస్తుందని తెలిపారు. అమ్మవారిని సామూహికంగా అర్చించి నట్లయితే అమ్మవారు సులభంగా అనుగ్రహిస్తుందని తెలియ జేశారు. 'ఆర్ద్రాంపుష్కరిణీం' అని శ్రీసూక్తం చెప్పినట్లు అమ్మవారు కరుణామయి అనీ అంతేకాకుండ అభూతిమ సమృద్ధించ సర్వాన్నిర్లందమే గృహాత్ అంటే అనైశ్వర్యం, అసమృద్ధిని లేకుండా చేసే తల్లి అనీ ఆ తల్లి అనుగ్రహం పొందాలంటే స్త్రీలు సాత్వికమైన మార్గంలో జీవనయానం సాగించాలని సూచించారు . అలాగే పద్మప్రియే పద్మిని  పద్మహస్తే-పద్మాలయే పద్మదళాయ తాక్షి విశ్వప్రియే విష్ణు మనోనుకూలే త్వత్పాదపద్మం మయి సన్నిధత్స్వ అంటూ ఆ వరలక్ష్మి తల్లిని స్మరించి శరణాగతులైతే చాలు ఆ తల్లి చల్లని చూపులు వరాలై మనపై వర్షిస్తాయని ఆయన అన్నారు. వరలక్ష్మిగా కీర్తి గాంచిన అమ్మ  వరాలను వర్షించే దేవత కనుక వరలక్ష్మీ దేవి అయిందిదని తెలిపారు. అందువల్ల ఆ దేవతను కొలిస్తే కోరిన వరాలిస్తుందని తెలుపుతూ  'వర' అంటే శ్రేష్ఠమైనది అని అర్ధమనీ అందువల్ల ఇది శ్రేష్ఠమైన లక్ష్మీదేవి వ్రతమని సేనాపతి కృష్ణచంద్ర తెలియచేశారు.





### ఆరోగ్య పాఠశాల ప్రత్యేక కార్యక్రమాల ద్వారా

## విద్యార్థుల్లో ఆరోగ్యంపై చైతన్యం

- ఆరోగ్య పాఠశాల రెండవ విడత సమీక్ష సమావేశం
- స్టూడెంట్ చాంపియన్ లకు సర్టిఫికెట్లు అందించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా.



ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో భాగంగా  అన్ని మండలాల పాఠశాల విద్యార్థులతో రెండవ విడత సమీక్ష నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా కు రాఖీ కడుతున్న విద్యార్థిని.

10



2

## సోయా విత్తనం వేస్తే గడ్డి మొలిచింది

నకిలీ విత్తనాలపై పట్టింపు కరువు

తీవ్రంగా నష్టపోయిన రైతులు



2

## దసరా పండుగ సెలవుపై సింగరేణి కార్మికుల్లో  ఆశలు

# సోయా విత్తనం వేస్తే గడ్డి మొలిచింది

- నకిలీ విత్తనాలపై పట్టింపు కరువు
- తీవ్రంగా నష్టపోయిన రైతులు






**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** అధికారుల నిర్లక్ష్యం, అసమర్థ త వల్ల ఖరీఫ్ కాలంలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. అ రుగాలం శ్రమించి చెమటోడ్చి వేసిన పంట చేతికి రాకపోవ డం, కళ్ల ముందే ఎండిపోవడం వల్ల తీవ్రంగా నష్ట పోవడంతో పాటు శ్రమ పూర్తిగా వృదా అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో విచ్చలవిడిగా నకిలీ విత్త నాలు విక్రయిస్తున్నారని ఎంత మొత్తుకున్నప్పటికీ అధికారు లు ఏమాత్రం స్పందించక పోవ డం, నకిలీ విత్తనాలపై కన్నెత్తి చూడక పోవడం తో రైతులు ఆ విత్తనాలను విత్తి తీవ్రంగా నష్టపోయారు. వేసిన విత్తనం మొలకెత్తకపోవడంతో ఆందోళ న చెందుతున్నారు. గతంలో ఇచ్చోడ, సిరికొండ, ఇంద్రవెల్లి గుడి హత్నూర్, బోథ్ సొనాల మండల కేంద్రాలలోని వ్యాపారులు అనేక నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లు ఫిర్యాదులు వె ళ్లినా అధికారులు ఏమాత్రం ప ట్టించుకోలేకపోయారు. అనేక ఫిర్యాదులు వచ్చినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్య వహరించడంవల్ల రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వందలాది ఎకరాలలో వేసిన సోయా పంట మొలకెత్తకపోవ డం వల్ల రైతులు తీవ్రంగానష్ట పోయారు. కోరోమాండల్ నుం చి, ఇతర దుకాణాలు నుండి కొనుగోలు చేసి వేలాది రూ పా యలు వెచ్చించి విత్తనం కొను గోలు చేసి విత్తినప్పటికీ ఇప్పటివరకు కూడా మొలకెత్తలే దు. కొందరు రైతులు చేసేది ఏమీ లేక మరోసారి విత్తనాలు విత్తన సంఘటనలు అనేకం వర్షాలు పంటలకు సరిపడా కొరియకపోవడం వల్ల ఒకవైపు ఆందోళన చెందుతున్న రైతులు కాలం దాటి పోతుందంటూ చే తికొచ్చిన విత్తనాన్ని విత్తి సర్దు కుపోయారు.సోయా వేస్తే గడ్డి మొలిచిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సిరికొండ మండలంలోని తుమ్మల్ పాడ్ గ్రామానికి చెందిన రాథోడ్ ర విందర్ తనకున్న రెండు ఎకరా ల వ్యవసాయ భూమిలో ఇ చ్చోడ మండల కేంద్రంలోని కోరోమాండల్ కేంద్రంలోసోయా కొనుగోలు చేశాడు. రెండు బ్యా గులు రూ 6,990 రూపాయ లకు కొనుగోలు చేసి తుమ్మల పాడు గ్రామ సమీపంలో ఉన్న సర్వే నంబర్- 1/53/1 లో రెం డు ఎకరాలలో విత్తనం విత్తిన ప్పటికీ ఇప్పటివరకు మొలకెత్తలేదు. అయితే ఆ రైతు తన కు నకిలీ విత్తనం కట్టబెట్టారని స్వయానా వ్యవసాయ అధికా రులకు ఫిర్యాదు చేసినప్పటికీ వారు ఏమాత్రం పట్టించు కోలే దు.ఇప్పటివరకు ఆ షాప్ పై ఎ లాంటి చర్యలు తీసుకోలేదు. కేవలం కంటి తడుపు చర్యగా వచ్చి వ్యవసాయ భూమిలో తనిఖీ చేసి వెళ్లిపోయారు తప్ప ఎలాంటి చర్యలు ఇంతవర కు కూడా చేపట్టలేదు అంటే దీనిని బట్టి అధికారులకు వ్యా పారుల మధ్య ఎలాంటి సత్సం బంధాలు ఉన్నాయో ఇట్టే స్ప ష్టమవుతుంది. అధికారులు వ్యాపారులతో మీలాకత్ కా వడం వల్లనే విచ్చలవిడిగా నకి లీ విత్తనాలను విక్రయిస్తూ రైతులను తీవ్రంగా నష్ట పోరుస్తు న్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## గడ్డి మందు పిచికారి చేస్తే ఉన్న పంట ఎండిపోయింది

ఇటీవల ఇచ్చోడ మండలం లోని గాంధీనగర్ సమీపంలో ఉన్న తన వ్యవసాయ క్షేత్రంలో మొలకెత్తిన సోయా పంట లో గడ్డీ విపరీతంగా పెరిగిపోయిం దని, దానిని నివారించేందుకు గడ్డి మందు కావాలని బోరి గామ గ్రామానికి చెందిన ఓ రైతు ఇచ్చోడ మండల కేంద్రం లోని ఓ వ్యాపారి వద్దకు వెళ్ళి గడ్డి మందు కొనుగోలు చేసి దానిని సోయా పంట పై పిచికారి చేశాడు. తెల్లవారే సరికి గడ్డకి బదులు సోయా పంట పూర్తిగా ఎండిపోయింది. దీంతో ఆ రైతు తీవ్రంగా నష్టపోయాడు. వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేత చేసినప్పటికీ వా రు ఏమాత్రం పట్టించు కోలేకపోవడంతో మిన్నకుండి పో యాడు. గడ్డి మందు అని చె ప్పి నకిలీ మందు ఇవ్వడం వల్ల సోయాపంట పూర్తిగా ఎండిపోయిందని ఆందోళన చెం దుతూ ఆ రైతు స్థానిక వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ దీనిపై కూడా ఇప్పటివరకు అధికారులలో ఎలాంటి స్పందన కని పించలేదు. పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేస్తానని ఆ రైతు చెప్ప డం వల్ల వెంటనే ఆ వ్యాపారి ఎండీ పోయిన పంట విత్తనం ఖరీదు మాత్రం చెల్లించి చేతు లు దులుపుకున్నాడు. అంటే విత్తనాలతో పాటు పురుగు మందులు కూడా నకిలీవి విక్రయిస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోలేకపోవడం వల్ల రైతులు ఆందోళన చెందుతు న్నారు. నిషేధిత గడ్డి మందులు సైతం ఈ ప్రాంతంలో విచ్చ లవిడిగా విక్రయిస్తున్నారు. ఈ నిషేధిత గడ్డి మందు సేవించి పలువురు యువకులు, రైతులు ఆత్మహత్య చేసుకున్న సం ఘటనలు కూడా జరిగాయి. జిల్లాలో ఎక్కడ లభించని విధంగా ఇచ్చోడ, సిరికొండ, ఇంద్రవెల్లి, గుడి హత్నూర్, బో థ్, సొనాల, బేల, భీంపూర్ త దితర మహారాష్ట్ర సరిహద్దు మండల కేంద్రాలలో విచ్చలవిడిగా ఈ నకిలీ విత్తనాలతో పాటు నకిలీ క్రిమిసంహారక మందులు, నిషేధిత గడ్డి మం దులు బహిరంగంగా విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అయినా అధికారులు గానీ, పోలీసులు గాని పట్టించుకోలే కపోవడం పలు అనుమానాల కు దారి తీస్తోంది. ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో పోలీసులు ఒక వైపు, అధికారులు మరోవైపు దూకుడుగా వ్యవహరించి ఆ తర్వాత మౌనంగా ఉండిపో యారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభ మై వర్షాలు తేలికగా కురయ డం వల్ల ఒక వైపు ఆందోళన చెందుతున్న రైతులు కల్తీ విత్త నాలు, నకిలీ విత్తనాలు, నకిలీ క్రిమీ సంహారక, నిషేధిత గడ్డి మందులు వ్యాపారులు అతి జాగ్రత్తగా వహిస్తూ వెలికి తీ స్తూ విక్రయిస్తున్నారు. అయి నా పోలీసులు ,అధికారుల దూకుడు ఆగిపోయిన తర్వాత వ్యాపారులు చాకచక్యంగా వ్య విహరిస్తూ బయటకు తీసి వి చ్చలవిడిగా రైతులకు అంట కడుతున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో విచ్చలవిడిగా ఈ నకి లీ విత్తనాలు, క్రిమీసంహారక, నిషేధిత గడ్డి మందులు విక్ర యిస్తున్నప్పటికీ అధికారులు, పోలీసులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం వల్ల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమకు జరుగుతున్న అన్యా యంపై ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక నెత్తిన చేతులు పె ట్టుకొని విచారణ వ్యక్తం చేస్తు న్నారు. దేశానికి వెన్నముక లాంటి వాడు అని గొప్పలు చె ప్పుతున్న పాలకులు కూడా రై తుల ఆవేదనను, రైతుల నష్టా లను పట్టించుకోకపోవడం వల్ల వారు ఆవేదనకు గురి అవుతు న్నారు. అసలే వర్షాలు సక్రమంగా కురియకపోవడం, ఒకవైపు రైతులను తీవ్రంగా కుంగదీస్తు న్నప్పటికీ మరోవైపు నకిలీ విత్తనాలు, నకిలీ, నిషేధిత మందులు రైతులను తీవ్రంగా ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు, పాల కులు, స్పందించి ఈ నకిలీ వి త్తనాలు, నిషేధిత గడ్డి మందు లు, నకిలీ క్రిమిసంహారక మం దుల విక్రయాలపై యుద్ధ ప్రాతి పదికన చర్యలు తీసుకొని, విక్ర యిస్తున్న వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని రైతులు కోరుతు న్నారు.

# దసరా పండుగ సెలవుపై సింగరేణి కార్మికుల్లో ఆశలు

## డబ్ల్యూ సీఎల్ నిర్ణయం లాగే నేడు (రాఖీరోజున) పండుగ సెలవుగా మార్చాలి




**మంచిర్యాల, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** ప్రతి ఏడాది సింగరేణి కార్మికులు ఎదురు చూసే పండుగ సెలవులు ఈ ఏడాది కొన్ని ఇబ్బందులు సృష్టిస్తున్నాయన డానికి ఈ ఏడాది అనగా 2025 లో అక్టోబర్ 2న దసరా, గాంధీ జయంతి ఒకే రోజు రావడమే. దాంతో ఆ రోజున ఒకే సెలవు లభిస్తుందని, దసరాకు ప్రత్యేక సెలవు కోల్పోతామని సింగరేణి కార్మికులు ఆందోళన చెందుతున్నారు. అయితే ఈ నేపథ్యంలో దేశం లోని మరో బొగ్గు సంస్థ అయిన డబ్ల్యూసీఎల్ తీసుకున్న నిర్ణయం సింగరేణి కార్మికులలో కొత్త ఆశలు కలిగిస్తున్నది. డబ్ల్యూసీఎల్ తీసుకున్న నిర్ణయం ప్రకారం, అక్టోబర్ 2న వచ్చే దసరా సెలవును ముందుకు జరిపి, రక్షాబంధన్ లేదా రాఖీ పండుగ రోజున అనగా ఆగస్టు 9 న వేతనంతో కూడిన సెలవుగా ప్రకటిస్తు తాజాగా ఉత్తర్వ్యులు జారీ చేసింది . దీంతో అక్కడి బొగ్గు గని కార్మికులు రక్షాబంధన్ పండుగను కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకునే అవకాశం లభించింది. డబ్ల్యూసీఎల్ తీసుకున్న నిర్ణయం మాదిరిగానే సింగరేణిలో కూడా అమలు చేస్తే, కార్మికులకు దసరా సెలవు నష్టం జరగకుండా, రక్షాబంధన్ పండుగకు అదనపు సెలవు లభిస్తుందని సింగరేణి యాజమాన్యంపై కార్మిక సంఘాలు ఒత్తిడి పెంచాయి.సింగరేణి లోని గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అధ్యక్ష, పరదా కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య , కోరిమి రాజ్కుమార్ లు, సింగరేణిలో ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, శాశ్వత వేజ్ బోర్డు సభ్యులు, తెలంగాణ రాష్ట్ర మినిమం వేతనాల సలహా మండలి చైర్మన్ బి. జనక్ ప్రసాద్, ఎచ్ ఎం ఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహమ్మద్ లు యాజమాన్యానికి వినతి పత్రాలతో పాటు విజ్ఞప్తి చేశారు . ముఖ్యంగా డబ్ల్యూ సీఎల్ నిర్ణయాన్ని ఉదాహరణగా చూపిస్తూ సింగరేణి ఉద్యోగులు ప్రసార మయము, వాట్స్ అప్ ల ద్వార ప్రచారం చేస్తుండటం తో సింగరేణిలోని గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాలపై ఒత్తిడి పెరుగుతోంది. ఇప్పటికే పలు కార్మిక సంఘాల నాయకులు ఈ విషయాన్ని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, సానుకూల నిర్ణయం తీసుకోవాలని వారు యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తున్నారు. సింగరేణి యాజమాన్యం ఈ సెలవు మార్పు డిమాండ్‌పై ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి. డబ్ల్యూసీఎల్ మాదిరిగానే సింగరేణిలో కూడా కార్మికులకు దసరా సెలవును రక్షాబంధన్ రోజున ఇస్తారా, లేక మరో ప్రత్యామ్నాయాన్ని ప్రకటిస్తారా అనే అంశం కోల్ బెల్ట్ లో పెద్ద చర్చనీయాం శంగా మారింది. ఈ అంశంపై త్వరలోనే స్పష్టత వస్తుందని కార్మికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో వరలక్ష్మి వ్రతం పూజ కార్యక్రమం



**బజార్హత్నూర్ , ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** బజార్ హత్నూర్ కేంద్రంలో శ్రీ సరస్వతి శిశుమందిర్ ప్రాథమిక పాఠశాల లో శుక్రవారం రోజున శ్రావణ మాసంలో మహిళలు అత్యంత పవిత్రంగా జరుపుకునే పండుగ వరలక్ష్మీ వ్రతం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని వేద పంతులు ప్రవీణ్ మహారాజ్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య వక్త గ పాఠశాల సమితి కార్యదర్శి ఓరుగంటి ఇస్తారి పాల్గొని వరలక్ష్మి వ్రతం యొక్క గొప్ప తనం గురించి తెలియజేశారు. వరలక్ష్మి నీ పూజిస్తే అష్టలక్ష్మీ పూజలకు సమానమని అన్నారు. అష్టైశ్వర్యాలు. సంపద. ఆయురారోగ్యాలు.మంచి శిక్షణ. ప్రేమ. కీర్తి.శాంతి. సంతోషము. శక్తి వంటివి. లభిస్తాయని తెలియజేశారు.మరియు భారత దేశ సంస్కృతి సాంప్రదాయాల గూర్చి. క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో 100 మంది మాతాలు పాల్గొని సామూహికంగా వరలక్మి వ్రతం పూజను చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కాటిపెల్లి నారాయణ రెడ్డి ,సమితి అధ్యక్షులు చట్ల ఉత్తం , పాఠశాల ప్రబంధ కారిణి సభ్యులు కొత్త శంకర్ , రాజన్న. ప్రాధానాచార్యులు వోర్నె వెంకట రమణ. మరియు ఆచార్య బృందం.విద్యార్థులు పాల్గొన్నారు.

# లాభాలు ప్రకటించకుంటే ఐక్య పోరాటాలకు సిద్ధం



**రామకృష్ణాపూర్, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** గత ఆర్థిక సంవత్సరం లాభాలను ప్రస్తావిస్తూ ఒక ప్రకటనలో చైర్మన్ 5,000 పైచీలుకు లాభాలు వచ్చాయని ఆడిట్ అనంతరం పూర్తి లాభాలు తెలుస్తాయన్నారని, గత ఆర్థిక సం. గడిచి ఇప్పటికీ నాలుగు నెలలు గడిచినా యాజమాన్యం సంస్థకు వచ్చిన లాభాలను కనీసం ప్రకటించకపోవడం సరికాదని వెంటనే ఎన్ని లాభాలు వచ్చాయో కార్మికులకు తెలియజేయాలని కోరుతూ కార్మికులతో సంతకాల సేకరణ చేసి సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో వివిధ గనులు డిపార్ట్మెంట్లపై చైర్మన్ కి చేరేలా వినతి పత్రాలు గని మేనేజర్ల ద్వారా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం మారిన గుర్తింపు సంఘం మారిన లాభాల ప్రకటన తీరు మారడం లేదని లభాలు ఎన్ని వచ్చాయో చెప్పకుండా యాజమాన్యం మీనమేషాలు లెక్కించడంపై కార్మికులు ఇప్పటికే అసంతృప్తితో ఉన్నారని అన్నారు. యాజమాన్యం లాభాల పట్ల గుర్తింపు సంఘం గొప్పలుం చెప్పుతూ గతంలో తాము గెలిచినప్పుడు జూన్ జూలైలో ఇప్పించామని గొప్పలు చెప్పుకున్న నాయకులు నేడు గెలిచిన ఇప్పటికి లాభాలు ప్రకటించకపోవడం వలన కార్మికులలో తమ ప్రభావం కోల్పోతున్నారని, ప్రాతినిధ్య సంఘం ఎన్నిసార్లు వినతి పత్రాలు సమర్పించినా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా యాజమాన్యం లాభాలు చెప్పకుండా ఆలస్యం చేస్తున్నదని, ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్న పట్టించుకోకపోవడం చూస్తుంటే కార్మిక సంఘాల ప్రభావం తగ్గించేలా ఉన్న లేబర్ కోడులను పరోక్షంగా అమలు చేస్తున్నట్లు అనిపిస్తున్నదని, యాజమాన్యం సంస్థకు వచ్చిన లాభాలను వెంటనే ప్రకటించకపోతే అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని ఐక్య పోరాటాలు పిలుపునిచ్చి పలుతీర్ల ఆందోళనలు చేస్తామన్నారు. సింగరేణిలో పారిశ్రామిక అశాంతిని రేకెత్తించాలని ప్రభుత్వాలు, యాజమాన్యాలు కలిసి కుట్ర పన్నుతున్నాయని కార్మికులలో కార్మిక సంఘాల ప్రభావాన్ని తగ్గించడం సరైనది కాదని అన్నారు. గత ఆర్థిక సంవత్సరమే ఆలస్యం చేసి సగం లాభాలను పక్కకు పెట్టడం బట్ల కార్మికులు తీవ్ర నిరాశతో ఉన్నారని మళ్ళీ అలాంటి పనులు చేయకుండా సంస్థకు వచ్చిన వాస్తవ లాభాలు ప్రకటించి అందులో నుండి 35శాతం లాభాల వాటా ప్రకటించాలని గత ఆర్థిక సంవత్సరం పక్కకు పెట్టిన డబ్బులతో ఎంత మేర అభివృద్ధి చేశారో కార్మికులకు తెలియజేయాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు వెంకట స్వామి, కార్యదర్శి అల్లి.రాజేందర్, పిట్ సెక్రటరీ దెబ్బటి.తిరుపతి, నాగవల్లి.శ్రీధర్ లు పాల్గొని వివిధ గనులు డిపార్ట్మెంట్లపై వినతి పత్రాలు గని మేనేజర్ల ద్వారా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గనుల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తాండూర్ సర్కిల్ కార్యాలయంలో రక్షాబంధన్ కార్యక్రమం

**తాండూరు, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** తాండూరు సర్కిల్ కార్యాల యంలో శుక్రవారం రోజున రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. తాండూర్ పోలీస్ స్టేషన్ . మాదారం పోలీస్ స్టేషన్లో సిబ్బంది రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు, మహిళా పోలీసులు తమ తోటి పోలీసులను రాఖీ కట్టి మేము మీకు రక్ష మనమంతా దేశానికి రక్షా అంటూ రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా తాండూరు సిఐ దేవయ్య మాట్లాడుతూ పోలీసులు ప్రతి ఒక్కరితో సోదర భావంతో మెలుగుతూ ప్రజలలో మమేకంగా ఉంటూ లాన్ ఆర్డర్ ను కాపాడుతూ మన కర్తవ్యం నిర్వహించాలని పోలీస్ సిబ్బందికు



రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్, మాదారం ఎస్సై సౌజన్య ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**ఖానాపూర్, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఖానాపూర్ అధికారులు మండలంలోని గోసంపల్లి, గోడలపంపు గ్రామపంచాయతీ గ్రామాల్లో పర్యటించారు శుక్రవారం ఫ్రైడే డ్రై డే సందర్భంగా గ్రామాల్లో వాడవాడలో తిరిగి పరిస్థితిని సమీక్షించి ప్రజలకు అవగాహన కల్పించారు అలాగే పలు గ్రామాల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల ను పరిశీలించారు త్వరగా పూర్తిచేసి బిల్లులు పొందాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఓ మండల ప్రత్యేక అధికారి జీవరత్నం ఎంపీడీవో రమాకాంత్ ఎంపీ ఓ చిట్యాల రత్నాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి విద్యార్థినికి అన్నగా తోడుంటాం

- బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్ కుమార్
- ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో ఘనంగా రాఖీ వేడుకలు

**వాంకిడి, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రాఖీ వేడుకల కార్యక్రమానికి బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్ కుమార్, సి టీం ఇంచార్జి స్వప్న అధ్యాపక సంఘం రాష్ట్ర నాయకులు నాయిని శ్రీనివాస్ పాల్గొన్నారు ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్ కుమార్‌కి సి టీం బృంధం మరియు విద్యార్థులు రాఖి కట్టి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ప్రణయ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థినికి అన్నగా అన్నివిధాలుగా అండగా మేముంటాం అని



ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తామన్నారు విద్యార్థులు తోబుట్టువులు గా కలిసి మెలిసి ఉండాలని ఉన్నత చదువులు చదివి మంచి స్థాయిలో ఉండాలన్నారు, విద్యార్థులు అందరు అన్నా చెల్లెల్లా కలిసి మెలసి ఉండాలన్నారు షి టీమ్ ఇంచార్జ్ స్వప్న మాట్లాడుతూ విద్యార్థినిలకి ఏమైనా ఈవ్టిజింగ్ వంటి ఇబ్బందులు ఎదురైతే వెంటనే షి టీమ్‌ని ఆశ్రయించాలని అన్నారు వారి వివరాలు గొప్యంగా ఉంచుతామన్నారు అదే విదంగా మీ అందరికోసం ప్రణయ్ అన్నా మీ వెంటే ఉంటాడని ఇంత అత్భుతంగా ఈ కార్యక్రమం నిర్వహించిన ప్రణయ్‌కి మనం అందరం చెల్లెల్లా ఉండి ప్రణయ్ అన్నకి అండగా ఉందాం అని అన్నారు. నాయిని శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రణయ్ విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాడుతాడని అదే విధంగా సామజిక సేవ కార్యక్రమలలో ముందుంటాడని అన్నారు మీరు అందరూ ప్రణయ్ ని పెద్దన్నగా భావించాలన్నారు షి టీమ్ సభ్యులు శ్రీధర్ మాట్లాడుతూ ఎల్లవేళలా మీ తోడు నీడలా సి టీం ఉంటుందని విద్యార్థులు విద్యార్థినులకు అన్నగా అండగా ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో, షీ టీం సభ్యులు, శ్రీధర్, రజినీ యువ నాయకులు తరుణ్ , ప్రవీణ్ , అరుణ్ ఉన్నారు

## విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజన అందించాలి ఎంపీడీఓ ఉమర్ షరీఫ్



**జన్నారం, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని పెట్టాలని ఎంపీడీవో ఉమర్ షరీఫ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు.మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించిన అనంతరం, వంటగది, పాత్రలు శుభ్రంగా ఉంచాలని, బియ్యం, కూరగాయలు శుభ్రంగా కడిగిన తర్వాతే వండాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని చెప్పారు. మెనూ ప్రకారం భోజనం అందించకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఆయన వెంట పొనకల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రేగొండ రాహుల్ గుప్తా తదితరులు ఉన్నారు.

## మద్యం మత్తులో గడ్డి మందు తాగి మృతి

**జన్నారం, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** అప్పుల బాధ భరించలేక మద్యానికి బానిసై ,మద్యం మత్తులో గడ్డి మందు తాగి మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని రోటి గూడ గ్రామానికి చెందిన గాలి నాగేశం(40) ఉపాధి నిమిత్తం దుబాయ్ దేశానికి వెళ్లగా, అక్కడ ఉపాధి దొరకకపోవడంతో తిరిగి ఇంటికి



వచ్చి అప్పుల పాలవడంతో, ఆ అప్పులు తీర్చుడానికి భూమి కౌలుకు తీసుకునే వ్యవసాయం చేశాడు. భూమి కౌలుకు తీసుకుని వ్యవసాయం చేసినా కూడా అప్పులు తీరడం లేదని బాధపడుతూ మద్యానికి బానిసై ఈనెల 5వ తేదీన సాయంత్రం మద్యం తాగిన మత్తులో ఇంట్లో ఉన్న గడ్డి మందు తాగగా, ఇది గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున చనిపోయినట్లు తెలిపారు. మృతుడి భార్య గాలి విజయ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనూష తెలిపారు.

## గోడ పత్రాలు ఆవిష్కరణ

**మందమర్రి , ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** మందమర్రి ప్రపంచ ఆదివాసి దినోత్సవం పురస్కరించుకొని ఆదివాసి సంఘం నాయకులు చలో మంచిర్యాల గోడ పత్రాలు విడుదల చేశారు. పట్టణంలోని ఓల్డ్ బస్టాండ్ కేంద్రంగా మద్ది రామచందర్ విగ్రహం వద్ద శుక్రవారం ఆదివాసి సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్ది భార్గవ్ గోడ పత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా భార్గవ్ మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసి దినోత్సవం పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్ వేదికగా సభ జరుగుతుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పలు తెగల గిరిజనులు ఈ సభలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘం నాయకులు గుంట సత్యం, బైరినేని లక్ష్మణ్, లౌడం రాజ్ కుమార్, మెషినేని అరుణ్ కుమార్, పాలమాకుల భీంసేన, పల్లె పృథ్వీ రాజ్, అరుణ్, కృష్ణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# గోడ పత్రాలు ఆవిష్కరించిన జీఎం దేవేందర్



**మందమర్రి , ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** మందమర్రి కుంగ్ ఫు కరాటే రాష్ట్ర స్థాయి చాంపియన్ షిప్ పోటీల గోడ పత్రాలను శుక్రవారం ఏరియా కార్యాలయంలో జీఎం దేవేందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జీఎం దేవేందర్ మాట్లాడుతూ 31వ తేదీన ఏరియాలోని కమ్యూనిటీ హాల్లో కేంద్రంగా రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీలు జరగనున్నట్లు తెలిపారు. పోటీలో వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొంటున్నారని అందుకు సంబంధించి నిర్వహికులు అన్ని ఏర్పాట్లను చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు కాంపల్లి సమ్మయ్య, మీట్ట సూర్యనారాయణ, హరికృష్ణ, రవి రామ్మోహన్, సరీష్, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బ్యాంకు ఖాతాలు తెరిచిన అధికారులు



**నిర్మల్‌జిల్లా ప్రతినిధి, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** బాలశక్తి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ బ్యాంకు ఖాతాలు ఉండాలన్న ఉద్దేశంతో, అధికారులు బ్యాంకు ఖాతాలు తెరుస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సోన్ మండలం లెఫ్ట్ పోచంపాడ్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ పాఠశాల, జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్ ఆధ్వర్యంలో 350 బ్యాంకు ఖాతాలు తెరిచి, విద్యార్థినులకు అందివ్వడం జరిగింది. ఇదివరకే సారంగాపూర్ మండలంలో ఎస్బిఐ, టిజిబి బ్యాంకుల సహకారంతో 500 ఖాతాలు తెరిపించినట్లు చెప్పారు.

# కేంద్ర మంత్రులను కలసిన ఎంపీ జి.నగేష్

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యు లు గోడం నగేష్ శుక్రవారం ఢిల్లీ లో పలువురు కేంద్ర మంత్రుల ను మర్యాద పూర్వకంగా కలి శారు. మొదట ఆదిలాబాద్ జి ల్లాలో "నవోదయ పాఠశాల"ను మంజూరు చేయాలని కేంద్ర విద్యాశాఖా మంత్రి ధర్మేంద్ర ప్ర ధాన్ ని కలిసి విజ్ఞప్తి చేశారు. అనంతరం కుమరం భీం ఆసి ఫాబాద్ జిల్లాలోని సిర్పూర్ (యు) మండలంలో "గిరిజన ఏకలవ్య", "గిరిజన మాడల్ పాఠశాల" మంజూరు చేయాల ని కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మాత్యులు జయోల్ ఓరం ని కలసి కోరారు.నిర్మల్ జిల్లాలో గల బాసర సరస్వతి అమ్మవారి ఆలయాన్ని "ప్రసా ద్ పథకంలో" చేర్చాలని కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేం ధర్ సింగ్ షెకావత్ ని కలిసి విజ్ఞప్తి చేశారు.ఆదిలాబాద్ పా ర్లమెంట్ నియోజకవర్గంలో ని పలు అభివృద్ధి పథకాలు మం జురు చేయాలని విన్నవించా రు. వీటికి మంత్రులు తమ సా నుకూలతను వ్యక్త పరిచారు.





# బీహార్‌లో తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలి

- **బిజెపి సంఘంగా మారిపోయిన కేంద్ర ఎలక్షన్ కమిషన్**
- **బీహార్ లో బిజెపిని గెలిపించడం కోసం 64 లక్షల ఓట్లను తొలగించిన కేంద్ర ఎన్నికల కమిషన్**



**కొమురం భీం జిల్లా ప్రతినిధి , ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** సీపీఎం కేంద్ర కమిటీ పిలుపులో బాగంగా కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని డా. బిఆర్ అంబేద్కర్ చౌక్ వద్ద సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ప్లే కార్డులతో నిరసన కార్యక్రమం బిజెపి కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని,ప్రజా హక్కులను కూని చేస్తుంది త్వరలో జరగబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోవడం ఖాయమని తెలిసినా బిజెపి అక్కడ అధికారాన్ని నిలుపుకోవడం కోసం కేంద్ర ఎన్నికల కమిషన్ మీద ఒత్తిడి తెచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగ ఉన్న ప్రజల ఓట్లను సుమారు 60 లక్షలు తొలగించడం జరిగింది . దీన్ని పట్టి చూస్తుంటే అధికారం తప్ప ప్రజాస్వామ్యం అంటే బిజెపికి నచ్చడం లేదు ఎన్ని అడ్డదారులైన తొక్కి అధికారంలోకి రావాలనే ప్రయత్నాలు తప్ప ప్రజా స్వామ్యబద్ధంగా గెలవాలనే చిత్తశుద్ధి బీజేపీకి లేదు. ఇప్పటికే మహారాష్ట్ర గుజరాత్ లాంటి రాష్ట్రాల్లో అడ్డదారుల్లో అధికారంలోకి రావడం జరిగింది స్వతంత్రంగా పని చేయాల్సి కేంద్ర ఎన్నికల కమిషన్ బిజెపి అనుబంధ సంఘంగా మారిపోయింది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో 18 సం.రాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తే మను స్మృతిని రాజ్యాంగంగా భావిస్తున్న బిజెపి ఓటు హక్కును రద్దు చేస్తుంది. ఇదే వైఖరి కొనసాగుతే భవిష్యత్తులో జరిగే ఏ ఎన్నికల్లోనైనా ఇలాంటి నీచమైన పనులు చేయడానికి అవకాశాలు ఉన్నాయి బీహార్‌లో అనుసరించిన పద్ధతినే భవిష్యత్తులో తెలంగాణలో అమలు జరిపే అవకాశాలు ఉన్నాయి. బిజెపి కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేక పరిపాలనను విరమించుకోవాలని సిపిఎం డిమాండ్ ఎన్నికల కమిషన్ బిజెపి కమిషన్గ కాకుండా భారత దేశ ప్రజల కమిషన్ గా ఉండాలని కోరారు . కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్‌కోట.శ్రీనివాస్.జిల్లా కమిటీ సభ్యులు గోడిసెలు.కార్తీక్.అశోక్.మాలాశ్రీ. నైతం .రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆ గ్రూపు అడ్మిన్‌ని బాధ్యుడిగా చేస్తూ కేసులు: ఎస్పీ

**మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారి పై చట్ట ప్రకారం చర్యలు**



**ఆసిఫాబాద్, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా పరిధిలో సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం, ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ కాంతిలాల్ పాటిల్ హెచ్చరించారు.జిల్లా ఎస్పీ శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలిపిన వివరాలు.. రాబోయే గణేష్ ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబి పండగల సందర్భంగా జిల్లా ప్రజలు కులమతాలకు అతీతంగా తమ పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు. సామాజిక మాధ్యమాలు అయిన ఫెస్బుక్,ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, వాట్సప్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా, ఒక వర్గానికి కించపరిచే విధంగా ఉన్న, తమకు తెలియని వీడియోలు, ఫోటోలు పోస్టులు చేసిన, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మిన్ నీ బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడుతాయని తెలిపారు. సామాజిక మధ్యమాలను మంచి పనులకు తప్ప వేరే రకంగా వినియోగించే వాళ్లపైన ప్రత్యేకంగ నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఈ తరహా కార్యకలాపాలకు పాల్పడే వారిని అనుక్షణం పోలీసులు గమనిస్తూ ఉండాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.ఈ తరహా నేరాలకు పాల్పడే వారిని వెంటనే పట్టుకొని అట్టి వారిపై కేసులు నమోదు చేయాలని పోలీసులకు సూచించారు. పోలీసులు నిరంతరం 24/7 పరిశీలిస్తుంటారన్నారు. లేని వార్తలను ఉన్నట్లు సృష్టించి, ఇతర పత్రికల పేర్లను వాడుతూ సోషల్ మీడియాలో షేర్ చేసిన, ఇతరుల మనోభావాలను దెబ్బతీసేలా మార్ఫింగ్ చేసిన ఫోటోలు వీడియోలు క్రియేట్ షేర్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు చేసిన, ఫార్వర్డ్ చేసిన జాగ్రత్తగా గమనించి చేయాలని ఎస్పీ తగు సూచనలు సూచించారు. ప్రజలు అత్యవసర సమయంలో పోలీస్ కంట్రోల్ రూమ్ కి, లేదా డయల్ 100 కి సమాచారం అందించాలని తెలిపారు.

# తాంసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు సస్పెన్షన్

**ఆదిలాబాద్ బ్యూరో ఆగష్టు 8, (ప్రజాజ్యోతి):** ఇటీవల ఒక విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడి పై సస్పెన్షన్ వేటు వేశారు. తాంసి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు పండిత్‌గా పనిచేస్తున్న ఉపా ధ్యాయుడు కీర్తి రాజ్ గీతేశ్వర్ అదే పాఠశాలలో చదివే విద్యా ర్థిని పట్ల అసభ్య కరంగా ప్రవ ర్తించారని, ఆ విద్యార్థినితో పాటు ఆమె తల్లిదండ్రులు పో లీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు తాంసి పోలీ సులు కేసు నమోదు చేసి ద ర్యాప్తు చేపట్టారు. ఈ మేరకు ఇటీవల ఆ ఉపాధ్యాయుడి పై పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. ఈ మేరకు జిల్లా వైద్యాశాఖ అధి కారి శుక్రవారం ఆ ఉపాధ్యా యుడి పై సస్పెన్షన్ వేటు వేసి ఉత్తర్వులు జారీ చేశారు.

# సైబర్ క్రైమ్‌లో మరో నలుగురు పట్టివేత..ఏసీపీ ప్రకాష్



**జన్నారం, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** జన్నారం మండల కేంద్రంగా జరిగిన సైబర్ క్రైమ్ లో మరో నలుగురి ని అరెస్ట్ చేసినట్లు మంచిర్యాల జిల్లా ఏసీపీ ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సెప్టెంబర్ 30 న జన్నారం మండల కేంద్రంలో రాఘవేంద్ర సినిమా థియేటర్ సమీపంలో ఉన్న ఒక ఇంటిలో నిందితులు సిమ్ బాక్స్ పరికరాలు ఏర్పాటు చేసి వివిధ రకాలైన ఐఎంఈఐ నెంబర్లను తయారు చేసి, వివిధ రకాల లింకులను తయారు చేసి చట్ట వ్యతిరేకమైన సైబర్ నేరాలకు పాల్పడుతూ అమాయక ప్రజలను మోసం చేయుచుండగా ఇట్టి విషయాన్ని టెలి కమ్యూనికేషన్ విభాగం మరియు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో బృందం కాల్ దాటాను విశ్లేషించి రామగుండం పోలీస్ కమిషనరేట్ జన్నారం పోలీసుల ఆధ్వర్యంలో నేరానికి పాల్పడిన ప్రదేశాన్ని గుర్తించి అట్టి ఇంటి పైన సర్చ్ ఆపరేషన్ నిర్వహించి సైబర్ నేరాలకు పాల్పడుతున్న యంంద్రపు కామేష్, బావు బాపయ్య, బావు మధుకర్, గొట్ల రాజేష్ యాదవ్ అను నలుగురు నిరస్తులను మరియు పెద్ద మె-ంత్తంలో సైబర్ నేరాల పరికరాలను స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. అట్టి కేసు పరిశోధనలో భాగంగా అరెస్ట్ అయిన వారి కాల్ డాటా సేకరించి వాటి ఆధారంగా అట్టి సైబర్ నేరాలు చేయడానికి ప్రూఫ్ లెస్ సిమ్ కార్డులను సప్లై చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయనగరం జిల్లా కు చెందిన బోను జయవర్ధన్,మోతి సింహాద్రి,పార్వతీపురం జిల్లాకు చెందిన పోటునూరి జగదీష్,లక్కోజి తేజ లను శుక్రవారం రోజున అరె-స్ట చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపినట్లు చెప్పారు. సైబర్ నేరస్థులను పట్టకపోవడంలో అహర్నిశలు కష్టపడి చాక చక్యంగా వ్యవహరించిన లక్షెట్టిపేట సీఐ రమణమూర్తి, జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష, దండేపల్లి ఎస్సై తైసునొద్దీన్ లను రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ జా మరియు మంచిర్యాల జిల్లా డిసిపి భాస్కర్ లు అభినందించారు. ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట సీఐ రమ-ణమూర్తి జన్నారం, దండేపల్లి, లక్షెట్టిపేట ఎస్సైలు గొల్లపల్లి అనూష,తైసునొద్దీన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర దొంగల ముఠా సభ్యుని అరెస్ట్

- రెండు బైకులు, రూ 1000 నగ దు రికవరీ
- ఆదిలాబాద్ పట్టణంలో ఐదు కేసులు నమోదు
- ముఠా సభ్యుని చాకచక్యంగా పట్టుకున్న ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బంది
- ముఠాలోని సభ్యులను పట్టుకో వడానికి ప్రత్యేక బృందం
- అదిలాబాద్ ఒకటో పట్టణ సీఐ బి సునీల్ కుమార్



**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** అంతర్ రాష్ట్ర దొంగల ముఠా లో ఒక సభ్యుడు ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఆదిలాబాద్ ఒకటో పట్టణ సిఐ బి.సునీల్ కుమార్ తెలిపారు. ఈ మూఠాలో సభ్యుడు గా ఉన్న మహారాష్ట్ర లోని నాందే డ్ జిల్లా దర్మాబాద్ గ్రామానికి చెందిన మేకల్ వార్ సాయినా థ్ (మన్నూరు) ను అరెస్ట్ చేసి ఆయన వద్ద నుంచి రెండు బైక్ లు, రూ వెయ్యి నగదు రికవరీ చేసినట్లు తెలిపారు. ఆదిలా బాద్ ఒకటో పట్టణ సిఐ బి సు నీల్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పట్టుకున్న నిందితుడు ఆదిలాబాద్ ఒకటో పట్టణ పో లీస్ స్టేషన్ లో తన ముఠా స భ్యులతో కలిసి నాలుగు దొంగ తనాలకు పాల్పడినట్లు తెలి పారు. అదే విధంగా మావల పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక దొం గతనానికి పాల్పడినట్లు తెలి పారు. ఇతను ముఠా సభ్యుల తో కలిసి దొంగతనాలకు పాల్ప డిన నాలుగు ఇళ్లలో ఒక ఇంటి లో ఒక వాహనం,ఒక ఇంటిలో ఐదు తులాల వెండి పట్ట గొలు సులు, రెండు ఇళ్లలో పదివేల చొప్పున నగదు, దొంగతనానికి పాల్పడినట్లు, మావల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దొంగ తనంలో బంగారం దొంగతనాని కి పాల్పడినట్లు తెలిపారు. ఇ తనిని ఆదిలాబాద్ వన్ టౌన్ ఎస్ఐ నాగనాథ్, సిబ్బంది హె డ్ కానిస్టేబుల్ రమేష్, సిబ్బం ది నరేష్, సంజయ్ లు చాక చ క్యంగా పట్టుకోవడం జరిగింద ని తెలిపారు. ఇతని వద్దనుండి రెండు వాహనాలు వెయ్యి రూ పాయల నగదును స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలి పారు.అంతర్ రాష్ట్ర ముఠా స భ్యులలోని దొంగను పట్టుకోవ డంలో సిబ్బంది చేసిన కృషిని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినం దించారు. మిగిలిన ప్రధాన నిం దితులను పట్టుకోవడానికి ప్రత్యేక బృందం ఏర్పాటు చే యడం జరిగిందని తెలిపారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి

### బిజెపి జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకుహర్గర్ తిరంగా యాత్రలోభాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలని బిజెపి నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం బిజెపి రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నిర్మల్ పట్టణంలోని నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో హర్గర్ తిరంగా జిల్లా కార్యశాలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ ఆదేశాల మేరకు చేపట్టాల్సిన కార్యక్రమాలను బిజెపి శ్రేణులకు ఆయన వివరించారు. జిల్లావ్యాప్తంగా తిరంగా ర్యాలీలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర నాయకులు రావుల రామ్నాథ్ పలు సూచనలు చేశారు. నిర్మల్ జిల్లాలోని ప్రతి బూతులో ఇంటింటిపై జెండాను ఎగురవేయాలని, హర్గర్ తీరంగ యాత్రను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాత్ర జిల్లా కన్వీనర్ విలాస్, కో కన్వీనర్లు నల్ల రవీందర్ రెడ్డి, శిరం సుష్మా రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఒడిసెలఅర్జున్, నిర్మల్ పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్ సుంకరి సాయితదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ ఒకరు మృతి

**వాంకిడి, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** కడుపు నొప్పితో బాధపడుతున్న ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. ఎస్సై ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం వాంకిడి మండలంలోని ఇందాని గ్రామానికి చెందిన చాప్లె వెంకటేష్ (30)కు గత 14 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. ఈయనకు భార్య లలిత తో పాటు ముగ్గురు కూతుళ్లు, ఒక కుమారుడు కలరు. కాగా గత రెండేళ్ల క్రితం నుంచి వెంకటేష్ తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతుండేవాడు. నాటు వైద్యంతో పాటు పలు ఆస్పత్రు లలో చికిత్స చేయించిన కడుపునొప్పి తగ్గలేదు. దీంతో మద్యానికి అలవాటు పడి కడుపునొప్పి వచ్చినప్పుడల్లా మద్యం తాగేవాడు. మద్యం మత్తులో గుర్తుతెలియని పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. (గురువారం) సాయంత్రం మళ్లీ అస్వస్థతకు గురి కాగా హుటా హుటిగా ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. మృతుడి భార్య లలిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ప్రతీ గ్రామంలో ఆది వాసి జెండా

### తుడుం దెబ్బ బోథ్ డివిజన్ అధ్యక్షుడు ఆత్రం మహేందర్



**ఇచ్చోడ, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** నేడు (ఆగష్టు 9న) జరుగను న్న ప్రపంచ ఆదివాసి దినోత్స వం సందర్భంగా ప్రతీ గ్రామం లో ఆదివాసి జెండా ఎగుర వే యాలని ఆదివాసి హక్కుల పో రాట సమితి (తుడుం దెబ్బ) బోథ్ డివిజన్ అధ్యక్షుడు ఆ త్రం మహేందర్ కోరారు. ఈ మే రకు శుక్రవారం ఇచ్చోడ లోని కొమరం భీమ్ భవన్ లో ఆది వాసి జెండాను ఆయన ఈ సం దర్భంగా విడుదల చేశారు. ఇ చ్చోడ మండలంలో జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవం ను ప్రతి గ్రామ పటేల్, దేవరి, మహాజన్, ఆదివాసీ గ్రామ ప్ర జలు, ఉద్యోగులు, వివిధ పా ర్టీల అధ్యక్షులు, పార్టీల నాయ కులు, మండలంలోని ప్రజలు, యువకులు, వివిధ కుల సం ఘాల నాయకులు అందరూ ఈ దినోత్సవంలో పాల్గొని వి జయ వంతం చేయాలని కోరా రు. ఈ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఇచ్చోడలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెద్ద మొత్తంలో పా ల్గొని జయప్రదం చేయాలని ఆ దివాసి సంఘాల తరపున ఆ యన కోరారు.

# మారలమ్మ ప్రేమ ఉండలమ్మా

## కలసిమెలసి కలకాలం రక్షాబంధన్ లా



- మొదలైన రాఖీ సంబరాలు
- ఆనాటి ప్రేమానురాగాలు, రక్త సంబంధాలు ఈనాడు లేకపయో

**ఆసిఫాబాద్, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో అన్నా చెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల ప్రేమాను రాగాలకు ప్రతీకంగా నిలిచే ప్రతి సంవత్సరానికి వచ్చే రాఖీ పండుగ సందడి జోరుగా జిల్లాలో మొదలైంది. 9వ తేదీన రాఖీ పండుగ నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని అన్ని మండ లాల్లో ప్రధాన మార్కెట్ ప్రాంతాల్లో రాఖీ కొనొగోలు దారులతో దుకాణాల వద్ద రాఖీ పండుగ గుర్తుకు వస్తుంది.జిల్లాలోని వివిధ మండలాల్లో రాఖీ దుకాణాలు జోరుగా వెలిశాయి. వివిధ డిజైన్లతో అనేక రాఖీలు అందుబాటులో ఉన్నాయి. సంప్రదాయంతో, మెచ్చేలా పాత్రలతో కూడిన రాఖీలు నిలుస్తున్నాయి. మొదలైన రాఖీ సంబరాలు.. ఆనాటి ప్రేమానురాగాలు,రక్త సంబంధాలు ఈనాడు లేకపయో నా! ప్రేమగా పెంచుకున్నా.. పేగు బంధాలు కళ్ళముందే తెగిపోతుంటే గుండే ఆగినట్టుందమ్మ ఆనాటి అన్నయ్య ప్రేమ యాడమ్మా.. ఆనాటి చెల్లమ్మ ప్రేమ ఎక్కడమ్మా.. ఆనాటి అక్క ప్రేమ లేదమ్మా..ఏమైందమ్మా మన రక్తసంబంధం ఎందుకమ్మా చిందరవందరగా దూరమవుతుంది, అల్లారు ముద్దుగా గుండెల్లో ముళ్ళు గుచ్చనియ్యకుండా పెంచిన నాన్న గుండెల్లో అప్పుడే పెరిగి పెద్దయ్యాడో లేదో కన్నా కొడుకే అయ్యా గుండెల్లో తంతూ నాన్న మనసుని గాయం చేస్తూ బతికి ఉండగానే చంపేస్తున్నా దమ్మా.. తమ్ముడంటే అల్లాడి పోయే అన్నయ్య కసాయి వాడిలా మారి వేధిస్తున్నారమ్మా.. నా అన్నయ్య లేని జీవితం నిమిషం నాకొద్దు అంటూ మారాము చేసే నా చెల్లి ప్రేమ ఎక్కడమ్మా.. అక్క అంటే గుండెకు అద్దుకుని ఓదార్చే అమ్మ ప్రేమ కానరాదే అమ్మ.. రాఖీ అంటే, పండగలు అంటే వాట్సాప్ స్టేటస్ ఫోటోలకె ప్రేమ పరిమితము తప్పితే నిజాయితీగా కలకాలం కాకపోయినా రాఖీ అయిన మరుసటి రోజు వరకు సైతం నిలువ కుందే అమ్మ..మూగ జీవులకు మనుషులపై ఉన్న ప్రేమాను రాగాలు కనీసం ఒకే తల్లి కడుపులో పుట్టిపెరిగిన వాళ్ళ కెందుకు లేదమ్మా.. ఒకే ఇంట్లో ఒకే రక్తం పుట్టిన అన్నదమ్ములు ఒకరినొకరు కనీసం పలక రింపులు కరువై మొహాలు చూసే దిక్కే లేదా.. భార్య భర్తల అనుబంధం ఏమైంది. భర్త అంటే కట్టుకున్న భార్యకు అసహ్యం భర్తకు భార్య అంటే అసహ్యం ఎందుకిలా పరాయి.. వాళ్లంటే ప్రేమలెందుకు..చివరిగా అయినోళ్లే కావలెందుదుకు..నేటి కాలంలో అంతరించి పోతున్న అనేక సంబంధాలు..అనురాగాలు, అనుబంధాలు, రక్త సంబంధాలు కలసి మెలసి ఒకే కుటుంబం ముక్కలుగా విడిపోయే దౌర్భాగ్య స్థితిలోకి వచ్చాయి. కన్నా కూతురే అమ్మను, కన్నా కొడుకే నాన్న ను,అన్నదమ్ములే నరుక్కుని మానవత్వాన్ని మంట గలిపే సంఘటనలు ఆస్తిపాస్తులే ప్రేమానురాగాలుగా మారుతున్నాయా.. ప్రియుడి ప్రేమే అమ్మ ప్రేమను మరిచిందా. మారలమ్మ ప్రేమ ఉండలమ్మా కలకాలం కలసిమెలసి రక్షాబంధన్ లా.. రాఖీపౌర్ణమి అంటే అన్న,చెల్లి,తమ్ముడు అక్క ఇలా అనుబంధం గుర్తుకు వస్తుంది. మహిళలు సోదరుల ఇంటికి వెళ్లి తమ సోదరుడికి కుంకుమ బొట్టు పెట్టి, కొందరు గంధం పెట్టి,కుంకుమ బొట్టు పెట్టి, తలపై అక్షింతలు వేసి, ఆనవాయితీగా పండుగ రాఖీ,రాఖీ కట్టిన తర్వాత తమ సోదరుడిని ఆశీర్వదీస్తూ అక్షింతలు వేస్తారు. రాఖీ కట్టిన తర్వాత సోదరీ హారతి ఇస్తారు.అనంతరం ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటారు.ఇది రాఖీ పండుగ.రాఖీ, రక్షా బంధన్ లేదా రాఖీ పౌర్ణమి అని పిలిచే ఈ పండుగను కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి లేదా జంద్యాల పూర్ణిమ అని కూడా అంటారు. అన్నాచెల్లెళ్లు ,అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. అన్నకుగాని తమ్మునికిగాని ప్రేమ సూచకంగా సోదరి కట్టే రాఖీ అని పిలిచే ఒక పట్టీని కట్టడం ఈ పండుగ అంత్యంత ప్రాధాన్య విశేషం. రాఖీ అనగా రక్షణ బంధం. ఇది అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్ళు జరుపుకునే మహెూత్తరమైన పండుగ. చెల్లి తన అన్నయ్య మహెూన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేదే ఈ రాఖీ.ఆనాటి ప్రేమానురాగాలు, ఆనాటి అనుబంధాలు ఈనాటికి ఉన్నాయని కలసి మెలసి ఉందాం.కన్నవారి కళలను నెరవేరుస్తూ.. వారి కళ్ళముందే కలసివుంటే కన్నవారిలో వెలకట్టలేని ఆనంద బాష్పలు మళ్ళీ ఆ రోజులు తెద్దాం కన్నవారిలో ఆ ఆనందాన్ని నింపుదాం.

## మేడిగూడలో హర్ గర్ తిరంగా



**ఆదిలాబాద్, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** కొత్తగా ఏర్పడిన సాత్నాల మండలంలోని మేడిగూడ (ఆర్), మేడిగూడ (సి) గ్రామ పంచా యతీలలో రాష్ట్ర బిజేపి పార్టీ ఆదేశాల మేరకు స్వాతంత్ర ది నోత్సవాన్నీ పురస్కరించుకొని శుక్రవారం హర్ ఘర్ తీరంగా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా కాంగ్రెస్ పా ర్టీ చేస్తున్న మోసాలను, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ని ఇంటింటికి కరపత్రాలు పంచు తూ వివరించారు.స్వాతంత్ర దినోత్సవం రోజు ప్రతి ఇంటికి జాతీయ జెండా పెట్టి మన దేశ భక్తి చాటాలని గ్రామస్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎ స్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు అస్తక్ సుభాష్. జడ్పీటీసీ ఇం చార్జి పోతారాజు రమేష్, పిఎ సిఎస్ వైస్ ఛైర్మెన్ రోహిదాస్, శక్తి కమిటి అధ్యక్షులు డోకే సంతోష్, లింగారెడ్డి, పంద్ర రాము, తారు, ఆడేళ్లు, మాధ వ్, దినేష్, రవి, బాలు, సంతో షం, సుధాకర్, సురేష్ భూత్ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీరామ్‌నగర్‌లో ముందస్తు రాఖి పండగ



**ఖానాపూర్, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** ఖానాపూర్ పట్టణం లోని శ్రీరామ్ నగర్ వన్ టు అంగన్వాడి కేంద్రాల్లో ముందస్తు రక్షాబంధన్ కార్యక్రమాన్ని అంగన్వాడి ఉపాధ్యాయులు చందు రాణి చంద్రకళలు నిర్వహించారు అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతి కగా రాఖీ పౌర్ణమి జరుపుకుంటారని అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి పిల్లలతో పాటు పేరెంట్స్ పాల్గొన్నారు

## రూ.800 నగదు, 52 పేకాట కార్డుల స్వాధీనం

### పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తుల అరెస్ట్



**ఆసిఫాబాద్, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ బృందం చట్టవిరుద్ధ గేమింగ్ కార్యకలాపాలపై దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో టాస్క్ ఫోర్స్ పోలిసులు ఆసిఫాబాద్ మండలం సాలేగూడ గ్రామంలో తనిఖీలు నిర్వహించి,పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను పట్టుకున్నారు. వారి వద్ద నుండి రూ. 800 నగదు, 52 పేకాట కార్డులను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వ్యక్తులు, స్వాధీనం చేసుకున్న వస్తువులను ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ లో అప్పగించారు, పోలీస్ స్టేషన్లో వీరిపై కేసు నమోదు చేయడం జరిగిందని టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్ తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ రాజు, టాస్క్ ఫోర్స్ సిబ్బంది సంజీవ్, దేవేందర్ స్పెషల్ పార్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. పేకాట ఆడడం లేదా ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

## అనాథ శవానికి అంత్యక్రియలు

**ఖానాపూర్, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** ఖానాపూర్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అనాథ శవం రెండు రోజులుగా మార్చురీలో కుటుంబ సభ్యులు వస్తారని వేచి ఉంచారు అప్పటికే శవం కుళ్లిపోతుందని ఎవరు రాకపోవడంతో శుక్రవారం ఆసుపత్రి అధికారులు ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ సమాచారం ఇవ్వడంతో మున్సిపాలిటీ సిబ్బంది చే గోదావరి నది తీరం వద్ద అనాథ శవానికి అంతక్రియలు జరిపించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటేషన్ సూపర్వైజర్ మనాల శంకర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మానవ జాతికి మూల కారణం ఆదివాసీలే

- రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో నిధులు విడుదల చేయాలి
- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** మానవ జాతికి మూల కారణం ఆదివాసీలేనని, అయినప్పటికీ వారి అభివృద్ధి నేటికి ఆమడ దూరంలోనే ఉందని ఆదిలాబా ద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆ వేదన వ్యక్తం చేశారు. ఆదివాసీల అభివృద్ధి కోసం ప్రధాని న రేంద్ర మోడీ ప్రభుత్వం ప్రధాన మంత్రి జన్మన్ యోజన పథకం ద్వారా వేల కోట్లు విడుదల చే స్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం మ్యాచింగ్ గ్రాంట్స్ ను సరైన సమయంలో విడుదల చేయకపోవడంతో ఆదివాసీల అభివృద్ధి కుంటు పడుతోంద న్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవంను పుస్కరించుకొని ఆ దిమ గిరిజన కొలం సేవా సం ఘం ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను శుక్రవారం ఎ మ్మెల్యే సంఘం నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ ప్రతి సం వత్సరం ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జరుపు కుంటున్నప్పటికీ సంవత్సర కా లం పాటు ఆదివాసీలు తమ సమస్యల కోసం పోరాడుతూ నే ఉన్నారన్నారు. ఆనాడు ఆ దివాసి నేతలు చేసిన ఎన్నో పో రాటాలను స్ఫూర్తిగా తీసుకొని నేటికీ పోరాటాలు కొనసాగిస్తు న్నారని గుర్తు చేశారు. స్వాతం త్రం వచ్చి 75 ఏళ్లు గడిచినప్ప టికీ నేటికీ పలు ఆదివాసి గూ డాలకు కనీస మౌలిక వసతు లైన రోడ్డు, తాగునీరు, విద్య, వైద్యం ఉండడానికి ఇంటి సౌ కర్యం లేదంటే అతిశయోక్తి కా దన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఆదివాసీల అభివృద్ధికి చేయూతనందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## డిసిపిని కలిసిన బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ నాయకులు

**మంచిర్యాల, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** రాష్ట్రవ్యాప్తంగా బీసీ ఎస్సీ ఎస్టీల రాజ్యాధికార సాధన కోసం బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహారాజ్ చేపట్టిన లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్ర రాష్ట్రవ్యాప్తంగా మూడున్నర సంవత్సరాల పాటు కొనసాగే రథయాత్ర ఈనెల 13న మంచిర్యాల జిల్లాకి చేరుకుంటుంది. ఏప్రిల్ 14న ఆదిలాబాద్ జిల్లాలో ప్రారంభమై నిర్మల్ జిల్లా పూర్తిచేసుకుని ఈ నెల 13న మంచిర్యాల జిల్లాకు వస్తున్న సందర్భంగా మంచిర్యాల డిసిపి భాస్కర్‌ను బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి రథయాత్ర గురించి వివరించారు . ఈనెల 13న మంచిర్యాల పట్టణంలో బీసీ, ఎస్ఎస్సి, జేఏసీ రౌండ్ టేబుల్ సమావేశం ఉంటుందని వారికి వివరించారు. బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజల విద్యా వైద్యం ఉపాధి భూమి ఇల్లు సాధన తో పాటుగా జిల్లాలో ఉన్న ప్రజా సమస్యలను తెలుసుకొని ప్రభుత్వానికి పాలన యంత్రంగం తో పరిష్కరింప చేయడానికి రథయాత్ర చేపట్టినట్లుగా తెలిపారు . ఇందుకు బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలు, విద్యావంతులు, మేధావులు, ఉద్యోగులు, యువత అన్ని వర్గాల ప్రజలు, యాత్రలో భాగస్వాములై విజయవంతం చేయాలని నాయకులు కోరారు. మంచిర్యాల డిసిపి ని కలిసిన కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి అన్నెల లక్ష్మణ్ , జిల్లా కన్వీనర్ ఏదునూరు రమేష్ , కో కన్వీనర్ జంగపెల్లి రామస్వామి నందిపాటి రాజు పాల్గొన్నారు.



## ఇంటింటా వరలక్ష్మీ వ్రతాలు



**ఖానాపూర్, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** ప్రతి ఏడు సంప్రదాయసిద్ధంగా అత్యంత భక్తి శ్రద్ధలతో శ్రావణమాసంలో జరిగే వరలక్ష్మి వ్రతాలు మహిళలు ఇంటింటా ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ మేరకు ఖానాపూర్ నియోజక వర్గంలోని ఖానాపూర్ కడెం ఎంపీ దస్తురాబాద్ జన్నారం ఉట్నూర్ ఇంద్రవెల్లి సిర్పూర్ యు మండలాలతో పాటు అన్ని గ్రామాల్లో ఇంటింటా లక్ష్మీదేవి ఫోటోలను ప్రత్యేకంగా అలంకరించి ముత్తయిదువ మహిళలు పూజలు జరిపి నైవేద్యాలతో పాటు నూతన వస్త్రాలను వరలక్ష్మి గా పిలవబడే లక్ష్మీదేవికి సమర్పించి పలువురు ముత్తయిదులకు పసుపు కుంకుమల క్రింద ఇంటికి పిలిచి వాళ్ళ పాదాలకు పారాని రాసి వారి శాయశక్తుల జాకెట్ మొక్కలు చీరలతో పాటు గాజులు పండ్లు బహూకరించారు ఇలా చేయడం వల్ల ఇంట్లో అష్ట ఐశ్వర్యాలతో పాటు ముత్తైదువులుగా శాంతి సౌఖ్యాలు కలుగుతాయని విశ్వాసం అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవి అష్టలక్ష్మిలుగా కరుణాకటాక్షాలను కలిపించి వరాలిచ్చే తల్లిగా శ్రావణమాసంలో వరలక్ష్మి వ్రతం పూజలు చేస్తారు ఈ ఏడు లక్ష్మీవారం శుక్రవారం రావడం తో అత్యంత సంతోషాలతో ఇంటింటా లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు జరిపి తమ భక్తిని మహిళలుచాటుకున్నారు.

## బీహార్‌లో బిజెపి గెలవడం కోసం

# 60 లక్షల ఓట్లను తొలగించడం హేయమైన చర్య

### సిపిఐ ఎం మండల కార్యదర్శి కనికరం అశోక్




**జన్నారం, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** బీహార్ రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో 60 లక్షల ఓట్లను తొలగించి బిజెపి అడ్డదారిలో గెలవాలని చూస్తుందని సిపిఐ ఎం మండల కార్యదర్శి కనికరం అశోక్ ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలోని సుందరయ్య నగర్ కాలనీలో పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీహార్ ఓటర్ల జాబితాను ప్రత్యేకంగా సమగ్రంగా సవరించాలని( ఎస్ ఐ ఆర్ ) ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఓటర్ల జాబితా నుంచి విదేశీయులను తొలగించాలని నిరాధారమైన సాకుతో , దాని కుట్రలో భాగంగా 64 లక్షల ఓట్లు తొలగించారని అన్నారు. మైనారిటీలను, ఎస్సీలను, ఇతర ప్రతిపక్ష అనుకూల ఓటర్లను లక్ష్యంగా చేసుకొని దాదాపు 64 లక్షల ఓట్లు తొలగించడం హేమమైన చర్య అన్నారు. ముఖ్యంగా ఎస్సీ రిజర్వు నియోజకవర్గాల్లో 40% నుండి 60 % వరకు ఓట్ల తొలగింపు జరిగిందన్న వాస్తవం ఆందోళన కలిగిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ యంత్రాంగమైన ఎన్నికల సంఘాన్ని తమ రాజకీయ ప్రయోజనాల కొరకు బిజెపి వినియోగిస్తుందని మండిపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసైనా బీహార్ రాష్ట్రంలో గెలవాలని బిజెపి కుట్రను చేస్తుందన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న ఓటర్లను ఎన్నికల కమిషన్ సహకారంతో లక్షలాది ఓట్లను తొలగించడం ప్రజాస్వామ్య హక్కులపై దాడి అన్నారు. నీచాతి నీచమైన కుట్రలకు బిజెపి అడ్డగా మారిందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ప్రశ్నించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కూకటికారు బుచ్చయ్య, అంబటి లక్ష్మన్, దాసండ్ల రాజన్న, మగ్గిడి జయ తదితరులు పాల్గొన్నారు...

# ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా

## ప్రపంచ ఆదివాసి దినోత్సవ శుభాకాంక్షలు



వాంకిడి, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి): ఆదివాసీలకు ప్రత్యేక దినముగా ఒకటి ఉండాలని 1994 సంవత్సరంలో ఐక్యరాజ్యసమితి ఆగస్టు 9న అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవము ప్రకటించింది ఆదివాసులు ప్రపంచానికి తెలిసేలా ప్రపంచంలో ఆదివాసుల ఉనికిని తెలిపేలా ఆదివాసుల స్వయం నిర్ణయ హక్కు స్వేచ్ఛ హక్కు ఆదివాసుల హక్కుల సంరక్షణ హక్కు ఆదివాసుల సంస్కృతి సాంప్రదాయాలు జీవన విధానం భాష వేషధారణ రక్షించే హక్కు స్వయం పాలన వ్యవస్థ ఏర్పాటు విద్య వైద్యం మౌలిక సదుపాయాలు కల్పన హామీ ఐక్యరాజ్య సమితి కల్పించిన హక్కులు ఈ హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాల రాసే ప్రయత్నం చేస్తున్నాయి. మన దేశంలో 2011 జనాభా లెక్కల ప్రకారం 8.6% ఆదివాసులు ఉన్నారు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ చత్తీస్గఢ్ ఒడిస్సా జార్ఖండ్ మహారాష్ట్ర గుజరాత్ హిమాచల్ ప్రదేశ్ రాజ్యస్థాన్ రాష్ట్రాల్లో వీరు ఉన్నారు కొన్ని ప్రాంతాలలో ఐదవ షెడ్యూల్ ఏరియాలో వీరు ఉన్నారు రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ స్పష్టంగా పేర్కొన్నప్పటికీ సరిగ్గా అమలు జరగడం లేదు.

### గిరిజనులు నివసిస్తున్న ప్రాంతాలు

గిరిజనులు నివసిస్తున్న ప్రాంతాలలో లక్షల కోట్లు విలువచేసే ఖనిజ సంపద ఉంది అయినా ఆదివాసులు నిరుపేదలుగా బతుకుతున్నారు. షెడ్యూల్ ఏరియా అధిక భాగం కావడంతో మెజార్టీ గిరిజనులు అడవిలోనే జీవిస్తున్నారు విలువైన సంపద గిరిజనుల ఆర్థిక అభివృద్ధికి ఉపయోగించాల్సిన పాలకులు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు ఆదివాసుల రక్షణ చట్టాలను బలహీనం చేసి అటవీ భూమి ని సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారు

### అడవి ఉత్పత్తులపైనే ఆధారం

గిరిజనులు అడవిలో దొరికే కలప వెదురు బొంగు. తేనే పనస సీతఫలాలు. నారింజ కమల చింతపండు సికాయి కుంకుడు. కరక్కాయలు చీపురు మైనం ఉసిరి నారమామిడి నల్లజీడి ఇవన్నీ కాలినడకన వెళ్లి సేకరించి వాటిని సంతలో అమ్ముకొని వచ్చిన డబ్బులతో తమకు అవసరం అయినా సరుకులను కొనుక్కుంటారు అలా జీవనం సాగిస్తుంటారు

### ఆదివాసి నృత్యాలు

థింసా నృత్యం గోండుల కొలముముల గుస్సాడి నృత్యం దండారి కోలాటం నృత్యంలో ప్రవేశి స్తుంటాయి సమతుల మయూరి నృత్యం జోడియం పూల పండ్ల చెంచు నృత్యం నృత్యం లంబాడి నృత్యం కొండ రెడ్డి లా కల సాంస్కృతిక నృత్యం అరకు లోయలో గిరిజనులు సామూహికముగా ఆడే థింసా నృత్యం దేశంలో



విశేష లను పొందింది వాల్మీకులు భగవత కోటియ కొండ దొరలు తదితర 18 తెగలవారు ఈ సాంప్రదాయ నృత్యాలు పాల్గొంటారు

### పిసా చట్టం ఏం చెబుతుంది

1996లో పిసా చట్టం వచ్చింది. భారత రాజ్యాంగం ఆర్టికల్ 243 బి ప్రకారం గ్రామ-సభ నిర్వహించాలి ఆర్టికల్ 243 ఏ ఒక రాష్ట్ర శాసనసభ నిర్వహించే అన్ని విధులను గ్రామస్థాయిలో గ్రామసభలను నిర్వహిస్తుందనీ వివరించింది గ్రామ సభకు గ్రామానికి మేలు చేయని ఏ అంశమైన తీరస్కరించే హక్కు ఉంది వార్షిక ఆర్థిక నివేదికలు సంక్షేమ పథకాల లబ్ధిదారు ల ఎంపిక గ్రామసభ ఆమోదించాలి 2008 నుండి ఆంధ్రప్రదేశ్లో గ్రామసభ ఏడాదికి నాలుగు సార్లు జరగాలి. 73 74 రాజ్యాంగ సవరణ ద్వారా గ్రామసభకు 29 అంశాల్లో నిర్ణయ అధికారం ఉంది ఈ చట్టం విశేషమైన అధికారం నిలబెట్టింది పాలకులు గ్రామసభ ఆమోదం లేకుండా ఏజెన్సీలో ని అపారమైన ఖనిజ సంపద ను కొల్లగొట్టేందుకు కార్పొరేట్లతో కలిసి కుట్రలు చేస్తున్నారు 2008 పీసా చట్టం ప్రకారం నిబంధనలు కుదిస్తూ జీవో నంబర్ 66 తో గ్రామసభ అధికారాలను కుదించి వాటిని మండల పరిషత్ కు బదిలీ చేశారు. స్థానిక గిరిజనులకు 100% శాతం ఉద్యోగ రిజర్వేషన్ కల్పించే జీవో 3 నూ సుప్రీంకోర్టు రద్దు చేసింది నేటికీ ఐదు సంవత్సరాల్లో అవుతున జీవో 3 ను పునరుద్ధరణ చేయకుండా గిరిజనులకు తీవ్ర అన్యాయం చేస్తుంది

### 13 వ శతాబ్దంలో సమ్మక్క సారక్క పోరాటం

ఆదివాసుల పోరాటం కాకతీయ రాజులపై చేశారు మేడారం రాజ్యం సామంత రాజ్యాంగ కాకతీయులకు ఉండేది అధిక పనుల కోసం పోరాటం చేశారు కరువు కాలంలో కూడా అధిక పనులు చెల్లించాలని ఒత్తిడి చేయటం ఈ రెండు కారణాల చేత పన్నులు నిర్వహించే కొన్ని హక్కు తమ రాజ్యానికి ఉండలని మేడారం రాజ్యం కాకతీయ రాజులపై తిరుగుబాటు చేసింది ఈ పోరాటం ప్రధానంగా గొందిరావుపేట పర్యాల రామప్ప లక్కవరం ములుగు ఏజెన్సీలో జరిగింది.

### నది జలాలు ఏజెన్సీలోనే ఉన్నాయి

నది జలాలు అన్ని ఏజెన్సీలోనే ఉన్నాయి కానీ ఆదివాసులకు రక్షిత మంచి త్రాగునీరు అందటం లేదు దేశంలోనే తొలి జల విద్యుత్ ప్రాజెక్టు మంచి కందు ఏజెన్సీ కి అటు ఎక్కువ సిల్లేరు ఇటు డొంకరాయి మోతుగూడెంలో 845 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుంది కానీ ఏజెన్సీ గ్రామాలకు సంపూర్ణ విద్యుత్ సదు-పాయం లేదు

### ఆదివాసి సంస్కృతి పై దాడి

సంగ్ పరివార్ సంస్థలు పథకం ప్రకారం ఆదివాసులనూ ఎంచుకొని బలవంతంగా మతం పేరుతో వారి సంస్కృతిని నాశనం చేస్తుంది. ఆదివాసులు అడవిని తల్లిగా భావించి పూజిస్తారు రాళ్లు పుట్టాలు చెట్లను దేవతలుగా భావిస్తారు పోతురాజు మైసమ్మ పోచమ్మ తల్లి గంగమ్మ సమ్మక్క సారక్క భీమన్న మోదుకొండ అమ్మ ఆదివాసీల ప్రత్యేక దేవుళ్ళు ఉన్నారు వారిని పూజిస్తారు వారి సంస్కృతి సాంప్రదాయాలతో జాతర నిర్వహిస్తారు పంటలు వేసే ముందు పంటలు చేతికి వచ్చిన తర్వాత భూమిని పూజిస్తారు ఇలా గిరిజనుల సంస్కృతి సాగు తుంది పాలకవర్గాలు ఆదివాసీల సాంస్కృతిలపై దాడి చేస్తున్నారు హిందూ దేవుళ్లను ఆదివాసి గూడెంలలో నేల కోల్పోతున్నారు వాళ్ళ సంస్కృతి సాంప్రదాయాలను దూరం చేసే ప్రయత్నాలు చేస్తున్నాయి

### ఆదివాసీల జనాభా గురించి

కేంద్ర ప్రభుత్వం ఆదివాసుల గురించి జనాభా లెక్కల్లో కాలం లేదు ఈ మినహాయింపు రాజ్యాంగానికి విరుద్ధంగా ఉంది 2027 లో జరగనున్న జనాభా లెక్క కోసం చాలా ఆలస్యం గా జారీ చేయబడిన గజిట్ నోటిఫికేషన్ వాగ్దానం చేయబడిన కుల గణనపై స్పష్టత లేకపోవడం ఆదివాసీలకు షెడ్యూల్డ్ తెగ ఎస్టి వర్గాలుగా దీర్ఘకాలంగా డిమాండ్ ఇది వారి ప్రత్యేక గుర్తింపు జన గణ ప్రశ్న వాలి లో 'మతం 'కాలమ్' లో గిరిజన అనే కాలం ఉండాలి. మన దేశంలో అనేక పోరాట ఫలితంగా అటవీ హక్కు ల చట్టం 1/70 చట్టం పీసా చట్టం లాంటి చట్టాలు ఉన్నప్పటికీ అవి అమలు పూర్తిస్థాయిలో జరగడం లేదు జీవో నెంబర్ 3 పునరుద్ధరణ చెయ్యాలి అలాగే జీవో నెంబర్ 49 ని శాశ్వతంగా రద్దు చేయాలి ప్రతి ఒక్కరూ ఈ విషయంపై పోనాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఐరాస తీర్మానం 1994 ప్రతి దేశం లోజీవించే హక్కుతో పాటు ఆధునిక మానవునికి గల అన్ని హక్కులను ఆదివాసులకు కల్పించాలని 1994 డిసెంబర్ 23న ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 49/214 తీర్మానంలో పేర్కొంది 1925 నుండి 2004 వరకు వివిధ రూపాలలో ప్రచార కార్యక్రమాలు అధ్యయనాలు చేయాల్సి ఉంది రెండవ దశలో 2005 నుండి 2015 వరకు ఆదివాసీల తెగలకు తగ్గిన హోదా కల్పించాల్సి ఉంది తీర్మానంపై 148 దేశాలు సంతకాలు చేసిన అమలు చేసిన దేశాలు కేవలం 60 మాత్రమే ఉన్నాయి. ఈ 60లో మన భారతదేశం లేదు గిరిజన ప్రాంతాలలో ప్రభుత్వాలు మారిన ఆదివాసుల పట్ల పాలకుల నిర్లక్ష్యం కొనసాగుతూ ఉన్నది ప్రతి సంవత్సరం సరైన వైద్యం అందక మలేరియా టైఫాయిడ్ డెంగు జ్వరాలతో గిరిజనులు మృతి చెందుతున్నారు మహిళలు. బాలబాలికలకు సరైన పౌష్టికాహారం అందక రక్తహీనతతో బాధపడుతూ ప్రాణాలు వదులుతున్నారు. దీనిని ప్రభుత్వాలు పాలకులు అరికట్టాల నీ కోరుకుంటున్నాను.

### మినిస్ట్రియల్ అఫైర్స్ ఏర్పాటు 1999 సెప్టెంబర్ లో జరిగింది

అడవిలోని చట్టాలను నియంత్రించేలా చేసింది బ్రిటిష్ ప్రభుత్వం మొట్టమొదటిసారిగా బ్రిటిష్ వాళ్లకు వ్యతిరేకంగా అడవి కోసం ఆదివాసులు 1970లో చహర్. హాల్ భ అనే ఆదివాసి తెగలు బ్రిటిష్కు వ్యతిరేకంగా పోరాటం చేశాయి ఈశాన్య భారతదేశంలో కూడా పోరాటం చేశారు తూర్పు భారతదేశంలో పోరాటం చేసిన గిరిజనులు బ్రిటిష్ వ్యతిరేకంగా నూతన గిరిజన విధానం 2020 లో వచ్చింది ఇది బిజెపి కాలంలో వచ్చిన విధానం నెహ్రూ ట్రైబల్ పంచాయిలకు పూర్తిగా వ్యతిరేకంగా ఈ విధానాలు ఉంది ఇది అమలు కావాలంటే ఎన్జీవోలు కావాలి

### రాంజీ గోండ్ పోరాటం

ఈ పోరాటం నిజం రాజు లకు బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా జరిగిన పోరాటం ఈ పోరాటం గోండ్ వాన రాజ్యం కోసం నిజం రాజులపై జరిగింది 1836 నుండి 1860 మధ్యలో జరిగింది నాయకత్వంలో గోండు వీరులు గోదావరి తీర ప్రాంతంలో ఉన్న నిర్మల్ కేంద్రాగా పోరాటాన్ని నిర్వహించారు రైతుల నుండి బలవంతపు పన్ను వసూలు చేయటం ఆదివాసీల భూములను లాక్కోవటం వడ్డీ వ్యాపారాలను చేయటానికి వ్యతిరేకంగా ఈ పోరాటం జరిగింది . ఈ పోరాటంలో పాల్గొన్న వారిని విచారణ పేరుతో నిజాం పోలీసు బలగాలు బ్రిటిష్ సైన్యం కలసి బంధించి 1000 మందిని ఒకేసారి 1860 ఏప్రిల్ 8న నిర్మల్ పట్టణ కేంద్రం నుండి ఎల్లపల్లి గ్రామానికి తీసుకువెళ్లి ఒకేసారి మర్రిచెట్టు ఊడలకు ఉరివేసి చంపేశారు చరిత్రలో ఇది 1000 ఉరి ఇలా మర్రిచెట్టుగా చరిత్రలో నిలిచింది ఆదివాసులకు దుఃఖాన్ని మిగిలించింది

### కొమరం భీం పోరాటం

జల్ జంగిల్ జమీన్ నినాదంతో పోరాటం చేసిండు కొమరం భీమ్ అల్లూరి సీతారాం రాజు స్ఫూర్తితో పోరాటం చేశారు 12 గ్రామాలకు ప్రత్యేక రాజ్యం కావాలని జోడేఘాట్ ప్రాంతంలో పోరాటం కొనసాగించారు 500 మంది నిజం సైనికులతో ఏడు నెలల పాటు గెరిల్లా పోరాటం చేసిండు 500 మంది నిత్యం సైనికులతో ఐదు గంటల పాటు ఒక్కడే పోరాటం చివర వరకు చేసినాడు 1940 సెప్టెంబర్ లో జోడేఘాట్ కొమురం భీమ్ సైనికులు చంపారు భీమ్ తో పాటు 12 మంది కొమురం భీమ్ అనుచరులు ప్రాణాలు వదిలారు.



గేడం టికెందర్
డివైఎఫ్ఐ అధ్యక్షులు

## ఆదివాసి చట్టాలు జీవోలు పోరాటాలు

భారత రాజ్యాంగంలో గిరిజన తెగలకు ఇచ్చిన హక్కులు ఏమిటి తెలంగాణ రాష్ట్రంలో 33 తెగలు ఎస్టీ లో ఉన్నాయి 2027 జనాభా లెక్కల్లో ఆదివాసులకు షెడ్యూల్డ్ ట్రైబ్ కాలం కేటాయించాలి.

- ☆ 1784లో ట్రైబల్ డిస్ట్రిక్ట్ యాక్ట్ చట్టం వచ్చింది
- ☆ 1882లో భారతీయ అడవుల చట్టం బ్రిటిష్ ప్రభుత్వం తెచ్చింది
- ☆ 1905లో క్రిమినల్ ట్రైబ్స్ ఆఫ్ ఇండియా యాక్ట్ వచ్చింది
- ☆ 1952లో నెహ్రూ ట్రైబల్ పంచాసిల్ యాక్టివ్ వచ్చింది
- ☆ భారత రాజ్యాంగం కంటే ముందు గిరిజన చట్టాలు వచ్చినాయి బ్రిటిష్ ప్రభుత్వము ఉన్నప్పుడు అనేక చట్టాలు వచ్చినాయి .
- ☆ భారత స్వతంత్ర పోరాటంలో మొట్టమొదటిసారిగా పోరాటం చేసింది ఆదివాసులు ప్రాణాలు కూడా పోయాయి కొన్ని హక్కులను భారత రాజ్యాంగం కంటే ముందు ఆదివాసులు పోరాడి సాధించుకున్నారు రాజ్యాంగం రూపొందక ముందే కొన్ని చట్టాలు హక్కులు సాధించుకున్నారు.

# అమ్మోరు తల్లిలా..ఊగిపోయిన లక్ష్మీ

- మీకేం చరిత్ర ఉందిరా.. మాకు చరిత్ర ఉందిరా.. ఎక్కడి నుంచి వచ్చావు రా నువ్వు ఎమ్మెల్యే
- ఈ వ్యాఖ్యలపై ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఎలా స్పందిస్తారో
- ఆసిఫాబాద్ జిల్లాలో తారాస్థాయికి ముదురు తున్న ఎమ్మెల్యే, శ్యామ్ నాయక్ వాటర్ బాటిళ్ల యుద్ధ ఘటన
- జిల్లాలో అస్సలు ఎం జరుగుతోందని అమాయకంగా నివ్వెర బోతున్న ఓట్లు వేసిన ప్రజానీకం
- ప్రోటోకాల్ పాటించడం లేదన్న వివాదంలో వాటర్ బాటిళ్లు విసిరే వరకు రారా పోరా ఎవడ్రా అనే పదాల వరకు చేరిందా?
- ఎమ్మెల్యే, అధికార కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ నుంచి ప్రజలు, నేటి నాటి తరం విద్యార్థులు, ప్రజలు ఏం నేర్చుకోవాలి
- ఆసిఫాబాద్ ప్రజాజ్యోతి స్పెషల్ స్పోకాస్ ప్రత్యేక కథనంలో త్వరలో



**ఆసిఫాబాద్, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ శ్యామ్ నాయక్ పై ఎమ్మెల్యే కోవా లక్ష్మీ ఈసారి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అమ్మోరు తల్లిలా ఆమె శ్యామ్ నాయక్ పై ఊగిపోయారు. ఎవడ్రా నువ్వు నీకేం చరిత్ర ఉందిరా. శ్యామ్ నాయక్ అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. అభివృద్ధి చేసిన చరిత్ర, ప్రజలు ఎన్నుకుని గెలిపించిన చరిత్ర, అభివృద్ధి పనులు చేసిన బీఆర్ఎస్ పార్టీ అంటూ చెప్పుకొచ్చారు. అధికార పార్టీ కాంగ్రెస్ నాయకుడి అనుచిత వ్యాఖ్యలు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోవాలక్ష్మీ తీవ్రంగా ఖండించారు. గురువారం ఎమ్మెల్యే, శ్యామ్ నాయక్ పై వాటర్ బాటిళ్ల యుద్ధం తెలిసిన విషయమే..కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్యామ్ నాయక్ మతిస్థిమితం లేకుండా మాట్లాడారని ఎమ్మెల్యే కోవాలక్ష్మీ వ్యాఖ్యానించారు. శుక్రవారం ఆసిఫాబాద్ పట్టణ కేంద్రంలోని ప్రగతి భవన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. శ్యామ్ భార్య రెండు సార్లు బీఆర్ఎస్ పార్టీ నుంచి ఖానాపూర్ ఎమ్మెల్యేగా కొనసాగిందని, మరో సారి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వనందున పార్టీ మారిన చరిత్ర అని ఆరోపించారు. శ్యామ్ నాయక్ అనే వ్యక్తి ఎక్కడి నుండి వచ్చాడు..ఎస్టీ అని చెప్పుకుం టుండు ఎస్టీవే కాదని లంబాడి ప్రజలే అంటున్నారని ఆమె ఆరోపించారు. దీనిపై శ్యామ్ నాయక్ స్పందించాల్సి ఉంది. ప్రజలకు సేవ చేసే ప్రభుత్వ కార్యక్రమంలో అధికార పార్టీ నాయకుడివై ఉండి ఎమ్మెల్యే మాట్లాడితుంటే అడ్డు వచ్చి మీటింగ్ జరగనివ్వకుండా కిరాయి గుండాలతో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నావ్ అంటూ శ్యామ్ పై ఫైర్ అయ్యారు. చదవడం కాదు చదువు విలువ తెలియలన్నారు. ప్రజలకు సేవ చేస్తున్న కాబట్టే నన్ను ఎమ్మెల్యే గా గెలిపించారు. నా నియోజకవర్గ ప్రజలు నాకు దేవుళ్ళు నువ్వు ఎవరివో ఎక్కడి వాడివో కుడా తెలీదు నాకు నీలా ఆస్తులు అంతస్థులు లేవు అని ఆరోపించారు. చర్చకు, అభివృద్ధి గురించి మాట్లాడు కుందాం నీకు దమ్ముంటేరా చర్చకు సిద్ధం అంటూ సవాళ్ళను విసిరారు. బీఆర్ఎస్ హయంలో రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి అన్ని అనుభవించి,మీరు చేసే అక్రమాలకు, అవినీతికి బీఆర్ఎస్ పార్టీ టికెట్ ఇవ్వకపోతే మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ని ఈరోజు ని భార్య ఇష్టం వచ్చినట్టు తిడుతుందని ఆరోపించారు. భార్యకి చెప్పు సంస్కారం అంటే ఏంటో అని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగంలో ఉండి సంపాదించవని ఆరోపించారు. సంస్కారం గురించి నువ్వు మాట్లాడుతుంటే నవ్వు వస్తుందన్నారు. ఇంకోసారి ఇలా చేస్తే తరిమి తరిమి కొడుతాం.. ఆసిఫాబాద్ ప్రజలు నిన్ను తరిమికొడుతారు. ఖబడ్దార్ శ్యామ్ నాయక్ ఒళ్ళు దగ్గర పెట్టుకో అంటూ హెచ్చరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయాలు ఆరోగ్యకరంగా ఉండాలి. ఒక పార్టీలో ఉన్న నాయకులు మరొక పార్టీ నాయకులను విమర్శించేటప్పుడు సంయమనం పాటించాలన్నారు. దురదృష్టవశాత్తూ, అధికార పార్టీ కాంగ్రెస్ నాయకుడు శ్యామ్ నాయక్ నాపై చేసిన అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరమని తెలిపారు. ఆదివాసీ మహిళను అవమానించడమే.. శ్యామ్ నాయక్ నాపై చేసిన వ్యాఖ్యలు కేవలం వ్యక్తిగత దూషణలు మాత్రమే కాదని, అది ఒక ఆదివాసీ మహిళ అయిన నన్ను అవమానించినట్టుగా భావిస్తున్నాను అన్నారు. ప్రజా ప్రతినిధిగా నేను ప్రజలకు జవాబుదారీగా ఉంటాను. నా వ్యక్తిగత జీవితంపై వ్యాఖ్యలు చేయడం, అసభ్యకరమైన భాష వాడటం ప్రజాస్వామ్య విలువలకు పూర్తిగా విరుద్ధం, మర్యాద లేని ప్రవర్తనను ఖండిస్తున్నాం అన్నారు. బీఆర్ఎస్ పార్టీగా మేము ఇలాంటి మర్యాద లేని, అహంకారపూరిత ప్రవర్తనను తీవ్రంగా ఖండిస్తున్నాం. రాజకీయాలలో ఉన్నప్పుడు మహిళల పట్ల అగౌరవంగా మాట్లాడటం సరికాదు. ప్రజలు అలాంటి నాయకులను ఎప్పటికీ క్షమించర న్నారు. అధికార పార్టీ నాయకులకు ఇటువంటి వ్యక్తిగత దూషణలు, అసభ్యకరమైన పదజాలం వాడటం తగదన్నారు. ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను సహించబోమని, నేను ఒక మహిళగా, ప్రజాప్రతినిధిగా నా ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను ఏమాత్రం సహించనన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే, బీఆర్ఎస్ పార్టీ, ఆసిఫాబాద్ ప్రజలు అందరూ కలిసి గట్టిగా బుద్ధి చెప్తారు. అంటూ గుర్తు చేశారు. రాజకీయాల్లో మర్యాద పూర్వకమైన సంస్కృతిని పాటించాలని, శ్యామ్ నాయక్‌కి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్ననని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గోని ఎమ్మెల్యేకి మద్దతు పలికారు.

## విజయ గణపతి దేవాలయంలో వరలక్ష్మీ వ్రతం



**రామకృష్ణాపూర్, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** రామకృష్ణాపూర్ విజయ గణపతి దేవాలయంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం వేడుకలు సాంప్రదాయ రీతిలో ఘనంగా నిర్వహించారు. వేకువ జామున మహిళలు సంతోషిమాత ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ సంతోషిమాత దేవాలయంలో ఉదయం నుంచి అభిషేకాలు కుంకుమార్చన పూజలు నిర్వహించడం జరిగిందని రేవు అనగా శనివారం సంతోషిమాత ఆలయంలో లక్ష్మీదేవిని కొలుస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని భక్తులందరూ ప్రత్యేక పూజలకు హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించి జగన్మాత లక్ష్మీదేవి కృపకు పాత్రులు కాగలరని కోరారు. అనంతరం దేవాలయ అధ్యక్షులు గురుస్వామి కృష్ణమూర్తి శర్మ మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ నుంచి 18వ తేదీ వరకు విజయ గణపతి ఆలయంలో ధ్వజస్తంభ పున ప్రతిష్టాపన, నవ చండీయాగం, కలశ పూజలు నిర్వహించడం జరుగుతుందని ఐదు రోజుల పాటు నిర్వహించే హెూమాలు అభిషేకాల్లో భక్తులందరూ పాలుపంచుకోవాలని కోరారు. హెూమాల్లో కూర్చునే దంపతులు 3116 రూపాయలు చెల్లించి రసీదు తీసుకొని హెూమాలు పూజల్లో పాల్గొనాలని తెలిపారు. పూజా సామాగ్రి ఆలయ ప్రాంగణంలో లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు సతీష్ శర్మ, రాజేందర్ శర్మ, ఆర్ సతీష్ శర్మ, ఆర్ సురేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల వెంట ఉన్న పశువులను గోశాలలకు తరలించాలి

- బజరంగ్ దళ్ సభ్యుల వినతి పత్రాలు

రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ శాఖలు

- కఠిన చర్యలు తీసుకోవాలి


**ఖానాపూర్, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** ఖానాపూర్ లో రోడ్లపై తిరుగుతున్న పశువులు( ఆవులు గొర్లు, బర్లు ) లను గోశాలకు తరలించాలని బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఖానాపూర్ ఎమ్మార్వో సుజాత మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ రాహుల్ గైక్వాడ్లకు శుక్రవారం వినతి పత్రాలు సమర్పించారు పశువులు రోడ్లపై ఉండడం తిరగడం వలన ప్రమాదాలు జరిగి అవి మరణిస్తున్నాయని దీంతోపాటు ప్రజలు ప్రమాదంలో హాస్పిటల్‌ల పాలవుతున్నారు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని బజరంగ్ దళ్




సభ్యులు విన్నవించారు ఇటీవల ఒక లేఖ దూడ మూడు రోజుల పసి కింద బస్ కిందపడి మరణించడం ఖానాపూర్ పట్టణ ప్రజల గుండెల్ని కలచివేసింది ఇలాంటి పునావృతం కాకుండా ముఖ్య మండల స్థాయి అధికారులైన రెవెన్యూ మున్సిపల్ పోలీస్ శాఖల వాళ్లు పటిష్టమైన నిబంధనలను పెట్టి పశువుల యజమానుల నిర్లక్ష్యాన్ని క్షమించరాదని డిమాండ్ చేశారు పశువుల యజమానులు వాటి ప్రాణాల్ని పశువుల్లాగానే వ్యవహరించి తీస్తున్నారని బజరంగ్ దళ్ సభ్యులు ఆవేదన చెందారు పశువులను మెంటల్ చేయని యజమానులు వాటిని గోశాలలకు స్వచ్ఛందంగా అప్పజెప్పాలని వాటి ప్రాణాల్నిహరించి పాపం కట్టుకోరాదని బజరంగ్దళ్ సభ్యులు హితవు పలికారు . ఈ కార్యక్రమంలోబజరంగ్ దళ్ జిల్లా విద్యార్థి ప్రముఖ్ తంగళ్ళపెల్లి రాజశేఖర్ ఎగుర్ల సందీప్ ప్రఖండ గోరక్షక్ తాళ్ల భూమేష్ఎడ్ల సాయి ప్రణీత్ గట్టొళ్ళ ప్రతాప్ బజరంగ్ దళ్ కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

## బార్‌లో తాగిన బిల్లు ఇవ్వ కుండా గందరగోళం

- కౌంటర్ ఉద్యోగి ముఖంపై గా జుతో దాడి
- ఇద్దరు నిందితులపై కేసు
- ప్రధాన నిందితుడు అరెస్ట్, రి మాండ్
- తాగిన మైకంలో బార్ ఉద్యోగి పై దాడి, సామాగ్రి ధ్వంసం
- వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్



**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి లోని అంబేద్కర్ చౌక్ లో ఉన్న శివా బార్ లో గత నెల జులై 11 న రాత్రి జరిగిన ఘటనలో నిందితులు ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడకు చెందిన జాదవ్ శ్రీని వాస్, ఆదిలాబాద్ లోని న్యూ హౌసింగ్ బోర్డు కాలనీకి చెంది న రాథోడ్ సాయినాథ్ లు ఇ ద్దరు వ్యక్తులు బార్ లో మద్యం సేవించి, బిల్లు రూ. 1,850/లు చెల్లించాల్సిన చోట కేవలం రూ .1,500/- మాత్రమే చెల్లించిమి గిలిన మొత్తం ఇవ్వకుండా అ దనపు మద్యం ఇవ్వుమని డి మాండ్ చేశారు. సిబ్బంది మిగి లిన రూ.350/- చెల్లించమని అడగగా, నిందితులు బార్ కౌం టర్ వద్ద వాగ్వాదానికి దిగారు. ఈ సమయంలో జాదవ్ శ్రీని వాస్ కోపంతో కౌంటర్ పై ఉన్న గాజు గ్లాస్ తీసుకొని ఉద్యోగి ముఖం పై విసిరి గాయ పరి చాడు. గాజు దెబ్బ తగిలి బాధి తుడు రక్తస్రావంతో గాయ పడ్డాడు. అనంతరం నిందితులు కౌంటర్ వెనుక ఉన్న గాజు వ స్తువులు సైతం ధ్వంసం చేసి సుమారు రూ.3,500/- ఆస్థి న ష్టం కలిగించారు. ఘటనా స్థలంలో ఉన్న మరో ఇద్దరు వ్య క్తులు ఆపడానికి ఎంతో ప్రయ త్నించినా, ఆ ఇద్దరు నిందిత లు దూషణలు, బెదిరింపులు కొనసాగించారు.వెంటనే స మాచారం అందుకున్న వన్ టౌన్ సీఐ బి. సునీల్ కుమార్ ఆధ్వర్యంలో కేసు నమోదు చే సి దర్యాప్తు జరిపి, నిందితుల ను అరెస్టు చేశారు. నిందితుల పై తగిన చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. అందులో భా గంగానే శుక్రవారం ప్రధాన నిం దితుడు జాదవ్ శ్రీనివాస్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తర లించినట్లు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి.సునీల్ కుమార్ తెలిపారు.

# గిరిజన విద్యార్థులకు ల్యాప్ ట్యాప్ ల పంపిణీ




ఆదిలాబాద్ బ్యూరో , ఆగస్టు 8 (ప్రజాజ్యోతి): ఉట్నూర్ మండలంలోని గిరిజ న విద్యార్థి కి ల్యాప్ టాప్ ల పంపిణీ చేయడం జరిగిందని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ -ఉట్నూరు ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా తెలిపారు. శుక్ర వారం ప్రాజెక్టు అధికారి ఛాంబర్‌లో ఉన్నత విద్య కోర్సులలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన గిరిజన విద్యార్థి కి ప్రోత్సాహ కంగా ల్యాప్ టాప్ అందించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అ ధికారి మాట్లాడుతూ గిరిజన విద్యార్థులు ఉన్నత విద్యలో తమ ప్రతిభ కనబరిచి ఆదర్శంగా నిలవాలని సూచించారు, జైనూర్ మండలం శివనూర్ గ్రా మానికి చెందిన రాథోడ్ పవన్ జెఈఈ మెయిన్స్ చదవుల కొరకు వారి తల్లిదండ్రుల సమ క్షంలో పై చదువుల నిమిత్తం ల్యాప్ టాప్‌లను అందించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని పట్టుదలతో సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబం ధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

### అసెంబ్లీ ఇం చార్జీ కంది శ్రీనివాస రెడ్డి



ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి): ఆదిలాబాద్ లో కాంగ్రెస్ పార్టీ రోజురోజుకు బలోపేతమవు తందని అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అ న్నారు. స్థానిక ఎన్నికలకు దృష్టిలో పెట్టుకుని పట్టణంలో ని 26వ వార్డు బడ్కా మహల్లా ఖిలాలో స్థానిక శ్రేణులు ఏర్పా టు చేసిన పార్టీ కార్యాలయా న్ని ఆయన శుక్రవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంబి ంచారు. ఆది లాబాద్ కు మాజీ మంత్రి జోగు రామన్న ప్రత్యేకంగా చేసిందే మీ లేదని అన్నారు. ప్రస్తుత ఎ మ్మెల్యే పాయల శంకర్ అభివృ ద్ధి అనే మాట మరిచిపోయార న్నారు. ఇద్దరికీ తమ సొంత ఎ దుగుదల మీద ఉన్న శ్రద్ధ ఆది లాబాద్ పై, ఇక్కడి ప్రజలపై లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మా త్రమే పేద బడుగు బలహీన ఎస్సీ, ఎస్టీ, బీసీ లగురించి ఆ లోచించే పార్టీ అన్నారు. ప్రస్తు తం రాష్ట్రంలో ప్రజాపాలన కొ నసాగుతందని పేదలకు మేలు చేసే అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. రానున్న ఎన్నికలలో ఇంటింటి కీ మన ప్రభుత్వ సంక్షేమ పథ కాలు ప్రచారం చేసి ఓట్లు అభ్య ర్ధించాలన్నారు. రానున్న స్థాని క ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్కరు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో నాయకులు గిమ్మ సం తోష్ , మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జహీర్ రంజానీ షేక్ ముజాహిద్, షౌకత్ అలీ, జీష న్ అలీ, ఇంతెఖాబ్ ఆలం, ఖలీ ల్ అహ్మద్ పాల్గొన్నారు.



# జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజ యవంతం చేయాలి

- 1 సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలం దరికి ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయించాలి
- ఆగస్ట్ 11 నుండి 18 వరకు కార్యక్రమం నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ రాజర్షి షా




ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి): ఈ నెల 11 న జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్స వంను ప్రతీ ఒక్కరూ పాల్గొని విజయ వంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నా రు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా క్యాంప్ కార్యాల యంలో వైద్య ఆరోగ్య, ఇతర శాఖల అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వ హించారు. నులిపురుగుల ని ర్మూలన కోసం 1 నుండి19 సం వత్సరం లోపు వారందరికీ ఈ నెల 11 న ఆల్బెండోజల్ మా త్రలు తప్పకుండా వేయిం చాలని జిల్లా కలెక్టర్ అన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ 1 నుండి 19 ఏళ్ల వయసున్న ప్రతి ఒక్క రికీ నులిపురుగుల నిర్మూలనకు ఆల్బెండజోల్ మాత్రలను వైద్య ఆరోగ్యశాఖ తో పాటు సంబంధిత ప్రభుత్వ విభాగాలు, ప్రైవేట్ పాఠశాలలు, కళా శాలల యాజమాన్యాలు తప్ప కుండా శ్రద్ధ తీసుకోవాలని ఆదే శించారు. పిల్లలలో నులిపురు గులు ఉండటం వలన వారిలో పోషకాహార లోపం, రక్తహీనత, ఆకలి మందగించడం తదితర ఆరోగ్య సమస్యలు ఏర్పడతా యని, వీటివల్ల చదువుపై ఏ కాగ్రత కోల్పోతారని అన్నారు. అన్ని పాఠశాలలు, హాస్టల్స్, అంగన్వాడీ కేంద్రాలలో ఈ మాత్రలు అందుబాటులో ఉన్నా యని, పిల్లలందరికి కేంద్రాల లోనే మాత్రలు తప్ప కుండా ఇప్పించాలన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రం, పాఠశాల, కళాశాలకు ఒక అంగన్వాడీ కార్య కర్త, ఆశా కార్యకర్త,ఏఎన్ఎం లను అనుసంధానం చేయాలని, రెసిడెన్షియల్ పాఠశాలలు కళాశాలలో ఉన్న ఏఎన్ఎంలు లేదా నర్సింగ్ ఆఫీసర్లు సంబం ధిత ఇన్స్టిట్యూషన్‌లో అంద రికీ అందించాలన్నారు. జిల్లాలో ఒకటి నుండి 19 సంవత్స రాల లోపు 2,06,127 మంది పిల్లలు ఉన్నారన్నారు. రెసిడె న్షియల్ విద్యా సంస్థల రీజనల్ కో ఆర్డినేటర్లను కార్యక్రమంలో భాగస్వాములుగా చేయాల న్నారు. ఈ సందర్భంగా జాతీ య నులి పురుగుల దినోత్సవ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సమావేశం లో జిల్లా వైద్య శా ఖాధికారి నరేందర్ రాథోడ్ మాట్లాడుతూ మాత్రల వలన ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావని, ఎలాంటి అపోహలు ఉండకూడదన్నారు.మధ్యాహ్నం భోజనం అనంతరం మాత్రలు విద్యార్థులకు చేయా లనీ, ఒక సంవత్సరం నుండి రెండు సంవత్స రాల వారికి సగం మా త్ర , రెండు సంవత్సరాలు ఆ పై 19 సంవత్సరాల వయసు గల వారికి ఒక పూర్తి మాత్ర నమిలి మింగించాలన్నారు. ప్రోగ్రాం అధికా రులు, ఆర్బీఎస్ కే బృందాలు ఈ కార్యక్ర మాన్ని పర్యవేక్షిస్తాయని, ఏదైనా కార ణంతో 11 వ తేదీన మాత్రలు వేసుకోలేని వారికోసం 18వ తేదీన మాపప్ రౌండ్ నిర్వహిం చడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డి ఎం అండ్ ఎచ్ వొ, సంబధిత శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



మంచిర్యాల, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి): మంచిర్యాల జిల్లాలో ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని శుక్రవారం జరిగిన బిజెపి జిల్లా వర్క్ షాప్‌లో బిజెపి జిల్లా అధ్యక్షులు నగునురీ వెంకటేశ్వర్ గౌడ్ కోరారు. జిల్లాలో ఉన్న ప్రతి జాతీయ నాయకుని విగ్రహాన్ని శుభ్రం చేయాలని ఈనెల 14న సాయంత్రం ప్రతి మండల కేంద్రంలో స్మృతి దివస్ కార్యక్రమాన్ని నిర్వహించాలని, విభజన సందర్భంగా జరిగిన విద్రోహాన్ని ప్రజలకు వివరిం చాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి మండల కేం ద్రంలో ఉన్న స్వాతంత్ర సమరయోధులను సత్కరించి వారి ఆశీర్వాదం పొందాలని సూచించారు. ప్రతి ఇంటికి జెండా అందించే సమయంలో ఆపరేషన్ సిందూర్ సందర్భంగా భారతదేశము ప్రదర్శించిన వీరత్వాన్ని ప్రతి ఒక్కరికి తెలియజేయాలని ప్రతి మండల కేంద్రంలో స్థిరంగా బైక్ ర్యాలీ నిర్వహిం చాలని మొత్తంగా జాతీయ భవాన్నీ ప్రతి వ్యక్తిలో నింపే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్య క్షులు ఎనగందుల కృష్ణమూర్తి, ఆకుల అశోక్, వర్ధన్ పుల్లం తిరుపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# హద్దులు మీరుతున్న అక్రమాలు

### అధికారుల అలసత్వం కారణంగా రెచ్చిపోతున్న అక్రమార్కులు

### అధికారుల తీరుపై విమర్శలు గుప్పిస్తున్న స్థానికులు



చెన్నూరు, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి): దొడ్డిదారిన ఇంటి నెంబర్లు పొందడమే కాకుండా ఏకంగా ఓకే ఇంటి నెంబరుపై పట్టణానికి చెందిన ఓ అధికారపార్టీ నేత రెండేసి రిజిస్ట్రేషన్లు చేసుకొని సబ్ రిజిస్ట్రారునే బురిడీ కొట్టించిన ఉదంతం ఓ బాధితుడు జిల్లా కలెక్టర్ కు చేసిన పిర్యాదు ద్వారా ఆలస్యంగా వెలుగుచూసింది. మొన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం ప్రతిపాదించిన ప్రభుత్వ స్థలంతో పాటు ఇటీవలే చెన్నూరు మున్సిపల్ పరిధి పద్మనగర్ కాలనీలోని ఓ రోడ్డు స్థలాన్ని ఆక్రమించి పట్టణానికి చెందిన పలువురు అక్రమార్కులు దొడ్డిదారిన ఫ్లాట్ల రూపంలో అమ్మేసినప్పటికీ అధికారులు నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరించడాన్నే అక్రమార్కులు అలుసుగా తీసుకుంటూ ఖాళీగా ఉన్న స్థలాలే లక్ష్యంగా చేసుకొని ఆక్రమణలు చేస్తూ అమాయక ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ అధికారుల తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.తప్పుడు పద్ధతిన పొందిన ఇంటి నెంబరును ఆధారంగా చేసుకొని తన స్థలాన్ని కబ్జా చేసే కుట్ర చేస్తున్నారంటూ పట్టణానికి చెందిన బాసింగాల భద్రయ్య చేసిన పిర్యాదుతో స్పందించిన కలెక్టర్ కుమార్ దీపక్ ఇంటి నెంబరు తొలగించాలంటూ మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేయగా కలెక్టర్ ఆదేశాలతో మున్సిపల్ అధికారులు ఇంటి నెంబరు తొలగించివేసినా అధికారుల నిర్లక్ష్యం కారణంగా భద్రయ్య స్థలాన్ని ఆక్రమించేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని, అందులో భాగంగానే పలువురు ఎమ్మార్పిఎస్ నాయకులను మభ్యపెట్టి భద్రయ్య స్థలంలో పాగా వేసి ఇదేంటని అడిగేందుకు వెళ్లిన తమపట్ల దాడికి యత్నిస్తున్నాడని, పోలీసులకు పిర్యాదు చేసినా తమను పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా ఖాళీ స్థలాల ఆక్రమణపై వస్తున్న పిర్యాదుల ఆధారంగా అక్రమార్కులకు సహకరిస్తున్న కుల సంఘ నాయకులు, అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకోని, భాదితుడు భద్రయ్య వంటి వారికి న్యాయం చేయాలని స్టానికులు కోరుతున్నారు.

## ఆరోగ్య పాఠశాల ప్రత్యేక కార్యక్రమాల ద్వారా

# విద్యార్థుల్లో ఆరోగ్యంపై చైతన్యం



- ఆరోగ్య పాఠశాల రెండవ విడత సమీక్ష సమావేశం
- స్టూడెంట్ చాంపియన్ లకు సర్టిఫికెట్లు అందించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా.

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** ఆరోగ్య పాఠశాల ప్రత్యేక కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో ఆరోగ్యంపై చైతన్యం పెంపొందించడమే కాకుండా సమాజంలో ఆరోగ్య సంస్కృతి ని కలిగించేందుకు విద్యార్థులు మార్గదర్శకంగా నిలుస్తారని జి ల్లా కలెక్టర్ రాజర్షి షా ఆకాంక్షిం చారు. ఆరోగ్య పాఠశాల రెండ వ విడత కార్యక్రమంలో భాగం గా శుక్రవారం కలెక్టరేట్ సమా వేశ మందిరంలో సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో జిల్లాలోని 18 మండ లాలకు చెందిన పాఠశాల వి ద్యార్థులు పాల్గొన్నారు. విద్యా ర్థులు ఆరోగ్యంపై నిర్వహించిన వివిధ ప్రదర్శనలను జిల్లా కలె క్టర్ రాజర్షి షా స్వయంగా పరిశీ లించారు.విద్యార్థుల ప్రదర్శ నలు సృజనాత్మకత, అవగాహ న , ఆరోగ్యంపై పెంపొందించిన చైతన్యం దృష్టిలో ఉంచుకొని క లెక్టర్ "స్టూడెంట్ చాంపియన్" లుగా ఎంపికైన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు (సర్టిఫికేట్లు) అందజేశారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆరోగ్యంపై చైతన్యం పెంపొందించడమే కా కుండా, సమాజంలో ఆరోగ్య సంస్కృతిని కలిగించేందుకు విద్యార్థులు మార్గదర్శకంగా మారతారని కలెక్టర్ ఆకాంక్ష వ్యక్తం చేశారు.అన్ని మండలా ల , పాఠశాలల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు, స మన్వయకర్తలు ఈ కార్యక్రమ విజయవంతానికి కృషి చేసినం దుకు కలెక్టర్ అభినందనలు తెలిపారు.ఆరోగ్య పాఠశాల ఆరు సూత్రాలు విధిగా విద్యా ర్థుల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెం పొందించేందుకు ప్రభుత్వం చే పట్టిన కార్యక్రమంలో భాగంగా పాఠశాల లు ఈ 6 సూత్రాలను అమలు చేయాలని కోరారు. ఆహార భద్రత , పోషకాహారం విద్యార్థులకు శుభ్రమైన, పోష కాహారంతో కూడిన ఆహారం అందించటం. హెల్తీ టిఫిన్, జంక్ ఫుడ్స్ నివారణపై అవ గాహన కల్పించటం. హైజీన్, పరిశుభ్రత వ్యక్తిగత, పాఠశాల పరిశుభ్రత పాటించడం, చేతు లు కడుక్కోవడం, శుభ్రమైన వాతావరణం కల్పించడం మొ దలైనవి.ఫిజికల్ ఆక్టివిటీ ఆరోగ్యకరమైన జీవనశైలి విద్యార్థులలో రోజువారీ వ్యా యామం, క్రీడలు, యోగా వం టి శారీరక చురుకుదనాన్ని ప్రోత్సహించడం,నలుగురితో మంచి సంబంధాలు, మానసిక ఆరోగ్యం విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని కాపాడడం, వారి లో నమ్మకం, నైతిక విలువలు, మానసిక మద్దతును పెంపొం దించడం, ఆరోగ్య సేవలు , తక్ష ణ వైద్యసేవలు అవసరమైన ఆరోగ్య తనిఖీలు, ఫస్ట్ ఎయిడ్ సదుపాయాలు పాఠశాలల్లో ఏర్పాటు చేయడం, పర్యావర ణ పరిరక్షణ, ఆరోగ్య విద్యా, పర్యావరణ శుభ్రత పై అవగా హన కల్పించడం, వృక్షారోప ణ, ప్లాస్టిక్ వినియోగం నివార ణ వంటి అంశాలపై విద్యార్థు లలో చైతన్యం తీసుకురావ డం ఈ 6 సూత్రాలు ఆరోగ్య పాఠశాల కార్యక్రమానికి పిల్లలలో ఆరోగ్యకరమైన జీవన శైలిని పెంపొందిం చేందుకు దోహదపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పా ల్గొన్నారు.

## వ్యవసాయ రంగంలో అధునాతన పద్ధతులను అవలంబించాలి

- డ్రోన్ ల ఉపయోగంలో చాలా ప్రాముఖ్యత
- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా అధునాతన పద్ధతులను అవ లంబిస్తూ వ్యవసాయం సాగు లో రైతులు ముందుకు సాగాని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ సూచించారు. నూతన పద్ధతిలో భాగంగా డ్రోన్‌ల ఉపయోగానికి చాలా ప్రాముఖ్యత ఉందని అన్నారు. వ్యవసాయ రంగంలో ఉపయో గపడే డ్రోన్‌ల వాడకంలో పైలె ట్ ట్రైనింగ్ లో భాగంగా 30 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిం దన్నారు. వ్యోమిక్ డ్రోన్స్ కం పెనీప్రవేశపెట్టిన నూతన డ్రోన్‌లను ఎమ్మెల్యే లాంఛనంగా ప్రారంభించి, వాటి ఉపయోగాన్ని కంపెనీ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధునాతన డ్రోన్‌ల ద్వారా వ్యవసాయ రంగంలో రైతుల కు ఉపయోగపడడమే కాకుం డా, డ్రోన్ ల శిక్షణ తీసుకున్న డ్రోన్ పై లెట్లకు సైతం ఉపాధి ల భిస్తుందన్నారు. యువత స్వయం ఉపాధి పొందేందుకు బ్యాంకుల నుండి రుణాలు పొందేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఆదిలాబాద్ లోని యువకులందరూ సైతం ఇలాం టి డ్రోన్ పైలెట్ శిక్షణను సద్విని యోగం చేసుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో వ్యవ సాయ శాఖ అధికారులతో పాటు వ్యోమిక్ డ్రోన్స్ కంపెనీ ప్ర తినిధులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

### అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి , ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 11 వ తేదీన జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఆ రోజు నుండి 18 వ తేదీ వరకు నులిపురుగుల నిర్మూలన కొరకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీలు మొదలుకొని, ప్రభుత్వ పాఠశాలను కళాశాలలో 1 నుంచి 19 సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ నులిపురుగుల నివారణ మాత్రలు (ఆల్బెండజోల్) మాత్రలు అందించాలని అన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. జిల్లాలో 1,91,998 మందికి ఈ మాత్రలను అందించబోతున్న అంటూ తెలిపారు. ఏదైనా కారణాల వల్ల 11వ తేదీన ఆల్బెండజోళ్ళు మాత్రలు తీసుకొని వారికి 18వ తేదీన మాప్ అప్ డే సందర్భంగా మాత్రలు అందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజేందర్, కార్యక్రమ నిర్వహణ అధికారి నైయానా రెడ్డి, వైద్యశాఖ అధికారులు సౌమ్య, ఇతర అధికారులు, పాల్గొన్నారు.

## మంచిర్యాలలో భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి వ్రతంను ఆచరించిన మహిళలు

### భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు



**మంచిర్యాల, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** మంచిర్యాల పట్టణంలో శుక్రవారం మహిళలు వారి ఇల్లల్లో భక్తి శ్రద్దలతో శ్రీ వరలక్ష్మి వ్రతంను ఆచరించారు. కొందరు ఉదయం, మరి కొందరు మధ్యాహ్నం , ఇంకొందరు సాయంత్రం వేళల్లో వరలక్ష్మి వ్రత పూజను పూరి చేసుకున్నారు. కుటుంభ సభ్యులు, ఆత్మీయులతో కలసి వ్రతాన్ని ఆచరించారు. తమకు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని అమ్మవారిని మొక్కుకున్నారు. వరలక్ష్మి వ్రత పూజను చేసుకున్న ఒకరి ఇంటికి మరొకరు వెళ్లి "ఇచ్చినమ్మ వాయనం – పుచ్చుకొంటినమ్మ వాయనం అని ఒకరికి అకరు అనుకుంటూ పసుపు, కుంకుమ ,అరటిపళ్ళు ,వక్కపొడి లతో కూడిన వాయనాలను స్వీకరించి ఆనందాన్ని ,సంతోషాన్ని పంచుకుని వారి వారి ఇళ్ళకు తరలి వెళ్ళారు. ఇక పండుగ కాబట్టి శుక్రవారం ఉదయం నుంచే భక్తులు ఆలయాలను సందర్శించారు. పట్టణం లోని విశ్వనాథ ఆలయం, శ్రీమన్నారాయణ ఆలయం, శ్రీ వీరాంజనేయ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఈ వరలక్ష్మి వ్రతాన్ని అర్చకులు కన్నుల పండుగగా ఆలయాల్లో కూడా జరిపించారు. శాస్త్రోక్తంగా పూజలు చేసిన తర్వాత పంచామృతాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజల తర్వాత తీర్థ, ప్రసాదాలు ఇచ్చారు . భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి పసుపు, కుంకుమ, చీర, సారే, గాజులు, పూలు, పండ్లు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ముత్తైదువలు ఒకరికి ఒకరు పసుపు, కుంకుమలు వాయనముగా ఇచ్చి పుచ్చుకొని ఆశీర్వాదాలు పొందారు. పూజారులు భక్తులకు తీర్థ ప్రసాద వితరణ గావించారు.

## బాధితులకు సత్వర న్యాయం జరుగుతుంది అనే నమ్మకం, భరోసా కల్పించాలి : డీసీపీ



**దండేపల్లి, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** బాధితులకు సత్వర న్యాయం జరుగుతుందని నమ్మకం భరోసా కల్పించాలని మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ అన్నారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ దండేపల్లి పోలీస్ స్టేషన్ విజిట్ లో భాగంగా శుక్రవారం సందర్శించారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న డీసీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సెంటర్ సందర్శించి పిటిషన్ లను వాటి రికార్డ్ లను తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరు, నమోదు చేయబడిన కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్, ప్రజలతో, ఫిర్యాదుదారులతో ఎలా ప్రవర్తిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ రికార్డ్స్ తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిధి భౌగోలిక పరిస్థితులు, లా అండ్ ఆర్డర్ ఇష్యూస్, గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే తదితర అంశాలను ఎస్ఐ ని అడిగి తెలుసుకున్నారు. అధికారులు, సిబ్బంది వివరాలు, వారు చేస్తున్న విధులు, పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పిర్యాదుల విషయం లో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలి అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు, పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని, గంజాయి, మత్తు పదార్థాల, పిడియస్ రైస్, గుడుంబా సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని, చట్టం వ్యతిరేకమైన కార్యకలా పాల్పడే వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచిం చారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, దండేపల్లి ఎస్ ఐ తైసినద్దీన్ ఉన్నారు.



## ఉమ్మడి ఆదిలాబాద్‌లో ఘనంగా వరలక్ష్మి వ్రతం

### భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు

### సామూహిక పూజలు



**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 8 (ప్రజా జ్యోతి):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం ఘనంగా నిర్వహించారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. శ్రావణ శుక్రవారం సందర్భంగా భక్తులు వరలక్ష్మి వ్రతం నిర్వహించి ప్రత్యేక పూజలు జరిపారు. వివిధ పార్టీల నాయకులు, అధికారులు, ప్రతినిధులు పెద్ద ఎత్తున ఈ వరలక్ష్మి వ్రతం ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. జిల్లాలో ఉ న్న ఆలయాలన్నీ భక్తులతో కి ట కిటలాడాయి. ప్రత్యేక పూ జా కార్యక్రమాలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు. అనే క ఆలయాల్లో భక్తులు ప్రత్యేక సామూహిక పూజల తో పాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వ హించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆదిలాబాద్ జిల్లా కేం ద్రంలోని గోపాల కృష్ణ మఠంలో శుక్రవారం నిర్వహించిన వరలక్ష్మి వ్రతం పూజా కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రావణమాసంలో ప్రతి సంవ త్సరం ఒక శుక్రవారం వరలక్ష్మీ వ్రతం తప్పకుండా జరుపు కుం టారని, ఇది ఎంతో పవిత్రమై నదని దీనిని ఆచరించడం హిం దూ సాంప్ర దాయమని పేర్కొ న్నారు. శ్రావణమాసంలో వర లక్ష్మి వ్రతం శుక్రవారం జరు పు కోవడం వల్ల లక్ష్మీ కటాక్షం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.



## 11న జిల్లాకు షెడ్యూల్డ్ కులాల జాతీయ కమిషన్ సభ్యులు రాక

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**కాగజ్ నగర్ రూరల్, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** కొమురం భీం జిల్లాకు 11వ తేదీన షెడ్యూల్డ్ కులముల జాతీయ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామ్ చందర్ రానున్నారని కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఒక ప్రకటనలో తెలిపారు ఈనెల 11వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు కాగజ్ నగర్ పట్టణంలోని ఎస్. సి. బస్తీని సందర్శించి షెడ్యూల్డ్ కులాల ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలతో సిద్ధంగా ఉండాలని తెలిపారు.

## రాజ్ గోండు సేవా సమితి ఎన్నిక

**నార్నూర్ ఆగష్టు 08(ప్రజా జ్యోతి)** గౌరవ అధ్యక్షుడు సెడ్మకి భీంరావ్ మండల అధ్యక్షుడు ఆత్రం ప్రమేశ్వ ర్ ప్రధాన కార్యదర్శి కనక హన్మంత్ రావ్ కుంరం ఛత్రు సావ్ కార్యదర్శి ఉపాధ్యక్షులు పెందోర్ జగనాథ్ రావ్ ఉపాధ్యక్షులు. మడవి జంగు ఉపాధ్యక్షులు. చిక్రమ్ జనార్ధన్ ఉపాధ్యక్షులు. కొట్నాక సాంగ్ ఉపాధ్యక్షులు. కొమరం మహదు కోశాధికారి ఆత్రం భీంరావ్ ప్రధాన కార్యదర్శి. కోట్నక్క దేవదాస్ సంస్కృతీ కార్యదర్శి మడవి హన్మంత్ రావ్ సభ్యులు. కూర్చగా తిరుపతి సభ్యులు. పూసం సోనేరావ్ డివిజన్ ఉప అధ్యక్షుడు మడవి ఆనంద్ రావ్ రాజ్ గోండు సేవా సమితి నార్నూర్ మండల కేంద్రంలోని ఎన్నుకోవడం జరిగింది . సమాజ్ కోసం సమస్యలపై పోరాడతామన్నారు



# అవార్డు వివాదం: కుల ప్రస్తావన లేదు. చర్చకు సిద్ధమా మాజీ ఎంపిటిసి దుర్గం విక్రం

- ఎల్ములే కిషోర్ ఎంపిటిసి కాదు.సిర్పూర్ (టి) అభివృద్ధి నా హయంలో జరిగింది తప్పుడు ఆరోపణలు మానుకోవాలి
- మాజీ సర్పంచ్ సయ్యద్ ఖీజార్ హుస్సేన్



**సిర్పూర్ టౌన్, ఆగస్టు 8 (ప్రజాజ్యోతి):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం ఏర్పాటు చేసిన మాజీ ఎంపీటీసీ దుర్గం విక్రమ్ మాజీ సర్పంచ్ సయ్యద్ ఖిజార్ హుస్సేన్,లాలాజీ, దుర్గం తిరుపతి, ప్రభాకర్,మాజీ వార్డ్ సభ్యులు ఇఫ్ఫత్ హుస్సేన్, సాయి,జగదీష్ లతో కలిసి ఈరోజు పత్రికలలో వచ్చిన వార్త అరె కుల బీసీ బిడ్డల కు అవార్డు వస్తే అనింగి తొక్కడానికే ఫిర్యాదులు చేస్తున్నారని మాజీ ఎంపిటిసి సరిత కిషోర్ గురువారం ప్రెస్ మీట్ లో చెప్పిన మాటల్లో వాస్తవం లేదని మీడియా సమావే శంలో ఖండించారు. అనంతరం మాజీ ఎంపీటీసీ దుర్గం మాట్లాడుతూ!మేము అధికారులకు ఇచ్చిన ఫిర్యాదులో ఎక్కడైనా కుల ప్రస్తావన ఉందా?అడవి మరియు వన్యప్రాణుల సంరక్షణ కొరకు అవార్డు మరియు రివార్డ్ నగదు పురస్కారం పొందడానికి ఎవరు అర్హులు, అర్హులు కానీ కాని వారిని అవార్డు లు ఇచ్చి ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నా రని దానికి సంబంధించి పూర్తి వివరాలు ఇవ్వాలని వినతి పత్రం సమర్పించా మని అందులో ఎక్కడైనా కుల ప్రస్తావన ఉందా అని ప్రశ్నించారు.పిచ్చి పిచ్చిగా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. పోడు భూములకు పట్టాలి వ్వాడమే మా డిమాండ్ అని తెలిపారు.అదే విధంగా మాజీ సర్పంచ్ సయ్యద్ ఖిజర్ హుస్సేన్ మాట్లాడుతూ! ఎల్ములే కిషోర్ మాజీ ఎంపీటీసీ కాదని,సిర్పూర్(టి)లో మాజీ సర్పంచ్ ఖిజార్ హుస్సేన్ ఎలాంటి అభివృద్ధి చేయలేదని చేసిన తప్పులు ఆరోపణ లను ఖండించారు.నేను సర్పంచ్ గా ఉన్న కాలంలో సిర్పూర్ (టి)అభివృద్ధి చెందిందని అన్నారు. తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని అన్నారు. చనకాపూరి శంకర్ కుటుంబంలో అందరి పేరిట హుడ్కుల్లి లో అక్రమంగా వ్యవసాయ భూములు పొందినట్లు ఆరోపించారు.లాలాజ మాట్లాడుతూ! నేను కూడా ఆరె కులాస్తుని, బీసీ బిడ్డ నని అవార్డు వివాదాన్ని బిసి కులానికి అంటగట్ట వద్దని గొడవలు సృష్టించే ప్రయత్నం చేస్తే బాగుండ దని హెచ్చరించారు. విలేకరుల సమావేశాల్లో తిరుపతి, లాలాజీ ప్రభాకర్, సాయి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరుపుకున్న "పండగ సాయన్న" ముదిరాజ్ జయంతి వేడుక



**మంచిర్యాల, 8, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):** మంచిర్యాల పట్టణం బైపాస్ రోడ్ లో ఉన్న తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద బీసీ బిడ్డ, పోరాటయోధుడు, రజాకర్ల నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన సింహ స్వప్నం , తెలంగాణ ముద్దుబిడ్డ పండగ సాయన్న జయంతి వేడుకలను జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బలహీన వర్గాలకు అండగా నిలిచిన బహుజన వీరుడు పండగ సాయన్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ సీనియర్ నాయకులు తులా మధుసూదన్, శాఖ పూరి భీమ్సేన్, గజ్జెల్లి వెంకటయ్య, చంద్రగిరి చంద్రమౌళి, అశోక వేముల, అంకం సతీష్, ఆరెందుల రాజేశం, కీర్తి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

### హైదరాబాద్‌లో అమ్మకానికి

# ఆదిలాబాద్ గిరిజన ఉత్పత్తు లు

### స్టాల్‌లను ఏర్పాటు చేసేందు కు బయలు దేరిన ఆదివాసి మహిళలు





**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 8, (ప్రజా జ్యోతి)** ప్రపంచ ఆదివాసి దినోత్సవా న్ని పురస్కరించుకొని. శనివా రం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 9 గంటల వరకు ఆదిలాబాద్ జిల్లాలో గిరిజన ప్రాంతాలలో ఉన్న స్వయం స హాయక సంఘంలోని సభ్యులు గిరిజన మహిళా సభ్యులు తయారు చేసిన ఉత్పత్తులు విక్రయించడానికి హైదరాబాద్ కు బయలు దేరి వెళ్లారు.ఎ టు వంటి కెమికల్ పదార్థాలు వా డకుండా ప్రకృతిలో సహజ సి ద్ధంగా లభించే బెల్లం, కాజు, కిస్మిస్, ఇలాయిచి, బాదం, సు గంధ ద్రవ్యాలతో కలిపి ఆదిలా బాద్ జిల్ల ఏజెన్సీ ఉట్నూరు మండలంలోని ఎక్స్ రోడ్ వద్ద కొమరం బాగుబయి గిరిజన మహిళ బిం భాయ్ ఆదివాసీ స్వయం సహాయక సంఘాల లో సభ్యురాలుగా ఉంటూ సం ఘంలోని సభ్యులు అందరూ కలిసి తయారు చేసి విక్రయిం చడంతో మంచి లాభాలు పొం దుతున్నారు. ఇంద్రవెల్లి మం డలంలోని ఆర్ మనిషా అని మహిళా జగదాంబ స్వయం స హాయక సంఘంలో సభ్యురా లుగా ఉంటూ గోధుమ రవ్వతో మిల్లెట్ బిస్కెట్లు తయారుచేసి యూనిట్లో పెట్టుకొని జీవిస్తు న్నారు. శనివారం హైదరాబా ద్ లోని ప్రపంచ ఆదివాసి ది నోత్సవాన్నీ పురస్కరించుకొని ట్రై కార్ ఆధ్వర్యంలో ఒక్క రో జు మాత్రమే ఉదయం 9 గం టల నుంచి సాయంత్రం 9 గం టల వరకు మాత్రమే ఆదివాసి భవన్ లో మహిళా సంఘాలు ఆహార ఉత్పత్తి స్టాళ్లను ఏర్పా టు చేయడానికి ఏజెన్సీ మండలాలైన ఉట్నూర్.ఇంద్రవెల్లి. మండలాల నుంచి గిరిజన మ హిళలు ఉట్నూరు టు హైదరా బాద్ కు బస్సులో బయలు దేరారు.